సంపుటం 12 సంచిక 29 | రిజిష్టరీ నం H. 46 స్థాపితం 1925

గోలకొండపత్రిక

31—1—1959 హైదరాబాద్ శనివారం | సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి ఎం.ఏ. | 4 పేజీలు 7 పయాపైసలు

అతిచిన్న రాష్ట్రానికి అతిపొట్టి గవర్నర్!

గాంధీగ్రామ్, జనవరి 30: రాజకీయ, సాంఘిక సేవలో పండిన మహావ్యక్తిగా తనను వర్ణించిన ఒక గాంధీగ్రామ ఉద్యోగితో కేరళ గవర్నర్ శ్రీ బూర్గుల రామకృష్ణారావు "భారత ప్రభుత్వం దేశంలో అతి చిన్న రాష్ట్రానికి అతి పొట్టి మరిమిని గవర్నర్‌గా నియమించినది" అని ఛలోక్తిగా అన్నారు- గాంధీగ్రామ అధ్యక్షుడు శ్రీ జి- రామచంద్రన్ నేడిక్కడికి వచ్చిన శ్రీ బూర్గులను ఆహ్వానిస్తూ అన్ని రంగాలలో అనుభవజ్ఞుడైన శ్రీ బూర్గులను సమస్యా రాష్ట్రం కేరళ వ్యవహారాల్ని చక్కబెట్టడానికి నియమించిన కేంద్ర ప్రభుత్వ చర్య సరియైనదన్నారు-

బడ్జెటు సెషన్‌లోనే భూసంస్కరణలు

భోపాల్, జనవరి 30: మధ్యభారతదేశ్ ప్రభుత్వం ఫిబ్రవరి 20 నుండి ప్రారంభమయే రాష్ట్ర శాసనసభ బడ్జెట్ సమావేశంలోనే భూసంస్కరణల బిల్లును ప్రవేశపెట్టి భూమి పరిమితిని నిర్దేశించాలని నిర్ణయించినట్లు ఒక అధికార ప్రతినిధి అన్నారు. లోగడనే తయారయిన ముసాయిదా బిల్లు నాగపూర్ కాంగ్రెసు భూసంస్కరణల నిర్ణయం దృష్ట్యా సవరించబడింది- తరువాతి సమావేశంలో ప్రవేశపెట్టాలనుకొన్న యీ బిల్లును బడ్జెటు సమావేశంలోనే ఆమోదింపతేయాలని యిటీవలనే ప్రభుత్వం నిర్ణయించింది-

101021

సహకార సేద్యంతోసహా సత్వరం భూసంస్కరణల అమలు

పత్రికా రంగంలో గుత్తేదారీ పద్ధతి

కూడదని ప్రముఖ అమెరికన్ జర్నలిస్టు డా॥ మోవెస్లాలీర్జిబియాన్స్కీ వివరణ

హైదరాబాద్, జనవరి 29

వార్తాసంస్థల్ని, పత్రికా ముద్రణాలయాలను ప్రభుత్వంగాని లేదా గుత్తదారులుగాని తమ గుప్పిళ్లలో ఉంచుకొంటే స్వేచ్ఛగా సమాచారం అందజేయడానికి ఆటంకాలు ఏర్పడుతాయనీ పత్రికా స్వాతంత్ర్యాన్ని పరమగంగా అవగాహన పరుచుకున్న దేశాలు అమెరికా, భారతదేశాలనీ అంతర్జాతీయ ప్రెస్ ఇన్‌స్టిట్యూట్ పక్షుడు న్యూయార్క్ టైమ్స్‌నిరేక్షి వార్తానిభాగాధిపతిఅగుడా॥ మోవెస్లాలీర్జిబియాన్‌స్కీ ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆధ్వర్యాన నిన్న నిజాం కళాశాల పాలార్టింగ్ హాలులో ఉపన్యసిస్తూ పేర్కొన్నాడు.

యునెస్కో కృషివల్ల సమాచార సేకరణలోగల ఇబ్బందులు కొన్ని తొలిగి పరిస్థితి బాగుపడిందని అతడన్నాడు.

కాని వార్తాసంగాల్లో పక్షపాతధోరణి పేర్కొనబడింది. కాని [illegible] వ్యాఖ్యానించి అమలుపరిచే [illegible] గూర్చిన అవగాహన రష్యాలో "టాస్" ప్రభుత్వ నిర్వహణలోనిదేనా [illegible] దేశాల్లోకూడా ఇలాగే ఉందనీ, పోటీ పడే వార్తా సంస్థలు లేకుంటే పరిస్థితి ప్రమాదకరం కాగలదనీ వార్తాసంస్థ శేకపోవడంకన్న పత్రికీపొందే సంస్థ ఉండడం మెరుగనీ అతడన్నాడు.

జర్నలిజం డే

ఈవేళ లిర్జిబియాన్‌స్కీ ఉస్మానియా విశ్వవిద్యాలయం జర్నలిజం శాఖ విద్యార్థుల దినోత్సవ సభలో మాట్లాడుతూ జర్నలిస్టు పుట్టుకతోనే జర్నలిస్టు అవుతాడేగాని ప్రయత్నం వల్ల కాడన్న వాదనను నిరసించాడు ప్రతిచోట జర్నలిజం పాఠశాలలు గుర్తింపబడాలని ఆయన కోరాడు. ఇంగ్లండులో ఒక్కటే ప్రయివేటు జర్నలిజం స్కూలుఉందనీ జర్నలిస్టు తనరంగంలో అట్టడుగునుండి అనుభవం ప్రారంభించాలని ఇంగ్లండులోనమ్మకమనీ ఆయన చెప్పాడు.

ఉస్మానియా విశ్వవిద్యాలయము జర్నలిజంశాఖ అధిపతి శ్రీ ఎన్. వి. కె. మూర్తి జర్నలిజం విద్యార్థుల్లో సగంమంది పత్రికల్లో ప్రకటనా సంస్థల్లో చేరిపోతున్నారనీకొందరు విద్యార్థులు [illegible] మధ్యాసుల్లో శిక్షణ సమయంలో వ్యయం భరించలేకున్నారనీ నియాన్ ఎడిటర్ శ్రీ అబిదలీఖాన్ ఒక విద్యార్థికి స్టయిపెండు ఇవ్వ నిర్ణయించారనీ తెలిపారు. శ్రీ కె ఆర్ కె. ప్రసాద్ నివేదిక చదివారు. అధ్యక్షులు మహ్మద్ కృతజ్ఞతలు తెలిపారు.

...—

ఢిల్లీలో పాకిస్తాన్ హైకమిషనర్ మార్పు

కరాచీ, జన 30

న్యూఢిల్లీ, లండన్, వాషింగ్టన్‌లలోని రాయబారుల్ని మార్చడానికి పాకిస్తాన్ ప్రభుత్వం నిర్ణయించిందని తెలుస్తున్నది.

పాకిస్తాన్ విదేశాంగశాఖ వర్గాల ద్వారా తెలుస్తున్న అంశాన్ని బట్టి న్యూఢిల్లీలోని పాకిస్తాన్ హైకమిషనర్ మియాన్ అజీజుద్దీన్ స్థానే ప్రస్తుతం లండన్‌లో హైకమిషనర్‌గా ఉన్న మహ్మద్ ఇక్రాముల్లా నియమించబడతారట.

శ్రీ డేకు పటంచేరు పంచాయత్ సమితి సన్మానపత్ర సమర్పణ

హైదరాబాద్, జనవరి 30

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని 20 జిల్లాకులలో ప్రయోగ ప్రాతిపదికపై యేర్పాటు చేయబడిన పంచాయత్ సమితుల ప్రగతిని యీ వద్దేళ మూరాల శ్రద్ధగా గమనిస్తున్నదని నిన్న సాయంత్రం కేంద్ర సమాజాభివృద్ధి శాఖమంత్రి శ్రీ ఎస్. కె. డే. పటన్‌చేరులో పంచాయత్ సమితి సన్మానపత్రానికి జవాబిస్తూ అన్నారు.

బల్వంతరాయ్ మెహతా కమిటీ సూచనల ప్రకారం అధికార వికేంద్రీకరణ విధానాన్ని పంచాయత్ సమితులు సమర్థవంతంగా నిర్వహించగలుగుతున్నందు కాయన హర్షం వెల్లడించారు.

సామాజికాభివృద్ధి కార్యక్రమంలో పట్టాంచేరు జిల్లాకువారు చూపుతున్న ఉత్సాహాన్ని ప్రశంసించారు. జిల్లాలో కోళ్ల పెంపకం కేంద్రం, మత్స్య పరిశ్రమ నిర్వహించితే ప్రయోజనం ఉండుందని శ్రీ డే సూచించారు.

ఈ సమావేశములో ప్లానింగు మంత్రి శ్రీ వి-వి-రాజు ప్రసంగిస్తూ ముప్పుమంది గ్రామ పంచాయత్‌ల అధికారి కారాలు ఇవ్వబడుతాయని పేర్కొన్నారు.

శ్రీరామనవమి నాటికి భద్రాచలంలో పైపుల ద్వారా నీటిసప్లయి

భద్రాచలం, జనవరి 30

ప్రఖ్యాత పుణ్యక్షేత్రం భద్రాచలంలో మంచినీటి సప్లయి పథకం త్వరలో పూర్తి కాగలదని అధికారి శ్రీ తెలుస్తున్నది 4 25 లక్షలను యీ మంచినీటిసప్లయి పథకం నిమిత్తం కేంద్రం మంజూరు చేసిఉంది.

వచ్చేఏప్రిల్‌లో శ్రీ రామనవమి ఉత్సవాలనాటికి మొత్తం పనిపూర్తి కాగలదనీ భద్రాచలంలో 12 వల్లకు నలాలు లక్కడక్కడ ఏర్పాటుకాగలవనీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ శ్రీ సత్యనారాయణ చెప్పారు.

ఇళ్ళలో నల్లాలు ఏర్పాటు ఇప్పట్లో సాధ్యంకాదనీ పంచాయత్ పద్ధతి అమలుజరిగితే అందుకు లోపడాని జుట్టగలదని తెలుస్తున్నది.

భద్రాచలం దేవాలయ అభివృద్ధి కయి డా॥ జి. వెంకటరత్నం [కొత్తగూడెం] శ్రీ చిన్నకోటయ్య [గుంటూరు]లకి ఐదేసివందలు విరాళంగా ఇచ్చారనీ కూడా తెలుస్తున్నది.

కేరళ ఆహారపరిస్థితి బాగుపడింది

గవర్నర్ శ్రీ బూర్గుల వెల్లడి

మధురై, జనవరి 30

కేరళ గవర్నర్ శ్రీ బూర్గుల రామకృష్ణారావు నేడొక యింటర్వ్యూలో కేరళలో ఆహారపరిస్థితి కొంతకాలం క్రితంకంటె యిప్పుడు మెరుగ్గా ఉందన్నారు.

ఇటీవలగా రాష్ట్రంలో తిండిగింజల ధరలు తగ్గుముఖం పట్టినవి. కేరళ రాష్ట్రంలో యిప్పుడు పెద్దయిబ్బందు లేవీ లేవని ఆయనన్నారు. ...—

శ్రీరామనవమి నాటికి భద్రాచలంలో పైపుల ద్వారా నీటిసప్లయి

భద్రాచలం, జనవరి 30

ప్రఖ్యాత పుణ్యక్షేత్రం భద్రాచలంలో మంచినీటి సప్లయి పథకం త్వరలో పూర్తి కాగలదని అధికారి శ్రీ తెలుస్తున్నది 4 25 లక్షలను యీ మంచినీటిసప్లయి పథకం నిమిత్తం కేంద్రం మంజూరు చేసిఉంది.

వచ్చేఏప్రిల్‌లో శ్రీ రామనవమి ఉత్సవాలనాటికి మొత్తం పనిపూర్తి కాగలదనీ భద్రాచలంలో 12 వల్లకు నలాలు లక్కడక్కడ ఏర్పాటుకాగలవనీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ శ్రీ సత్యనారాయణ చెప్పారు.

ఇళ్ళలో నల్లాలు ఏర్పాటు ఇప్పట్లో సాధ్యంకాదనీ పంచాయత్ పద్ధతి అమలుజరిగితే అందుకు లోపడాని జుట్టగలదని తెలుస్తున్నది.

భద్రాచలం దేవాలయ అభివృద్ధి కయి డా॥ జి. వెంకటరత్నం [కొత్తగూడెం] శ్రీ చిన్నకోటయ్య [గుంటూరు]లకి ఐదేసివందలు విరాళంగా ఇచ్చారనీ కూడా తెలుస్తున్నది.

సోషలిస్టుసమాజాన్ని స్థాపించాల సేలక్ష్యంలో తిరోగమనంఉండదు

ప్రధాని నెహ్రూ ఉద్ఘాటన

కాంగ్రెసు అలాచేయలేకపోతే దేశాన్ని మోసగించినట్లే కాగలదని వివరణ

న్యూఢిల్లీ, జనవరి 30

సోషలిస్టు సమాజాన్ని స్థాపించాలని ప్రమాణంగైకొని, యీ దశలో తిరోగమించడం అంటే దేశాన్ని మోసం చేయడమే కాగలదని ప్రధానినెహ్రూ నేడిక్కడ 11వ గాంధీవర్ధంతి సందర్భంగా ఏర్పాటు చేయబడిన బహ్మాండమైన బహిరంగసభలో ప్రసంగిస్తూ అన్నారు.

"కొందరు యీ సంకల్పం నెరవేరకుండా చేయాలనుకొంటున్నారు కాని మనం దృఢంగా పురోగమించి సోషలిజాన్ని సాధించాలి" అని నెహ్రూ ఉద్ఘాటించారు. సోషలిజం వైపు ప్రతిచర్యా ప్రమాదకరమని కొందరు వాదిస్తున్నారు. భూ సంస్కరణలు స్వాతంత్ర్యానికే వ్యతిరేకం అనడం వరకూ వారు పోతున్నారు.

దేశం సోషలిజంవైపు పురోగమించకుంటే, కాంగ్రెసు తిరోగమిస్తే దేశాన్ని వెనక్కివెళ్ళి, మన సోషలిస్టు స్థాపన సంకల్పంతో కు [illegible] కాగలదని [illegible] పూర్ కాంగ్రెసు అనంతరం కొన్ని వర్గాలు [illegible]గట్టిగా విమర్శిస్తున్నవని నెహ్రూ తెలిపారు. పత్రికల్ని నడిపే వారుకూడా ప్లానింగ్ భూ సంస్కరణల శీర్షికలపై వ్యతిరేకోద్యమాన్ని ప్రారంభించారు. ప్రతిశాసనంలోనూ వారోదరులు కొందరు యీతీర్మానాలుచూసి ఆందోళన చెందినట్లు కనబడుతున్నది. సోషలిజంవైపు గట్టి చర్యలు గైకొనాలని కాంగ్రెస్ నిర్ణయించడమే దీనికి కారణమా? వారికి చర్యలు నచ్చక పోవచ్చు. కాని యీవిషయాల మంచిచెడ్డల పరిశీలనకు యిది మంచి పద్ధతి కాదు.

పెద్ద ఎత్తున పంచవర్ష ప్రణాళికల్ని అమలు జరిపి సహకార వ్యవసాయతోపాటే వెంటనే భూ సంస్కరణల్ని అమలు జరపాలనీ కాంగ్రెస్ నిర్ణయించినది. అందులో తిరుగులేదని నెహ్రూ అన్నారు.

పాకిస్తాన్‌తో సంబంధాలు

పొరుగు దేశాలైన ఇండియా, పాకిస్తాన్‌ను స్నేహభావంతో మెలగాలంటే నెహ్రూ అన్నారు. మనం చాలకాలం క్రితంయిక్కడ అమలు జరిపిన భూసంస్కరణలనే యిప్పుడువారు జరిపిస్తున్నారు.

ప్లానింగ్‌లో నెమ్మది!

ప్లానింగ్ విషయంలో నెమ్మదిగా వ్యవహరించాలనే వారి వాదాన్ని విమర్శిస్తూ మధ్యలో అలా ఎవ్వరూ నిలపలేరని కొందరు విద్యావంతులు కూడా యీ విషయాన్ని అర్థం చేసుకొన్నట్లు కనిపించదనీ అన్నారు.

నాగపూర్ కాంగ్రెసు తీర్మానాలు ప్రజలకు ప్రోత్సాహాన్నిచ్చినవని నెహ్రూ అన్నారు. ధైర్యంతో ప్రణాళికల్ని అమలు జరపాలనే పట్టుదల, ఉత్సాహం ప్రజలలో కనిపిస్తున్నది.

వ్యాయామ విద్య శిక్షణ సంస్థలు

పరిశీలనకు కేంద్ర ప్రభుత్వముచే కమిటీ నియామకం

న్యూఢిల్లీ, జనవరి 30

భారతప్రభుత్వం కేంద్రవ్యాయామ విద్య, రిక్రియేషన్ కేంద్రనిలయసంఘ సిఫార్సుపై దక్షిణ ప్రాంతంలో వ్యాయామ శిక్షణసంస్థల్ని సందర్శించి వాటి రికగ్నిషన్ యివ్వడానికై వాటి డిప్లొమాలు సర్టిఫికెట్లు ఎలాటివో పరిశీలించే నిమిత్తం ముగ్గురు సభ్యుల్తో ఒక కమిటీని వేసింది. శ్రీ ఎస్. ఎం. హాడి (హైదరాబాద్) దీనికి అధ్యక్షుడు. శ్రీ ఎస్. ఆర్. హిందూ [పాటియాల] శ్రీ వి వి. సింహ (పాట్నా) సభ్యులు. అందు సింహ కార్యదర్శిగా కూడ పనిచేస్తారు.

తెలంగాణ దిగువ కోర్టులకు ఉర్దూ తెలిసిన జడ్జీలు

నియమించడానికి రాష్ట్రప్రభుత్వ నిర్ణయం

హైదరాబాద్, జన 30

తెలంగాణ దిగువ కోర్టులలో ఉర్దూ తెలిసిన జడ్జీలను, మేజిస్ట్రేట్లను నియమించడానికి రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల నిర్ణయించింది. అవసరం ఏర్పడితే ఉర్దూ పరిజ్ఞానగల కేసుల విచారణలు ఉర్దూ తెలిసిన జడ్జీల వద్దకు మార్చబడుతాయి.

ఇంగ్లీషు భాష రానందున రిపోర్టు చేయబడిన ఉర్దూ కాపీయిస్టులకు సాధ్యమైనంతవరకూ ఇతరశాఖా జీవనోపాధి కల్పించాలని కూడా ప్రభుత్వం నిర్ణయించింది.

హైకోర్టు బార్ అసోసియేషన్ వారు అంగీకరించే పక్షంలో 1, 2, 3 గ్రేడ్ల వకీళ్ళు ప్రాక్టీసు చేయడాన్ని గురించిన నిబంధనలు తొలగించడానికి కూడా రాష్ట్ర ప్రభుత్వం సంసిద్ధతను తెలిపింది.

తెలంగాణ మహాసభ, కాపీయిస్టుల అసోసియేషన్, కమ్యూనిస్టు పార్టీ ఇతర వ్యక్తులు ప్రభుత్వానికి పెట్టుకున్న దరఖాస్తులు కావించిన అభ్యర్థనల దృష్ట్యా పై నిర్ణయాలు గైకొనడం జరిగిది.

రెండు, మూడు గ్రేడ్ల వకీళ్ళు ఏదోఒక జిల్లాను ఎన్నుకొని అక్కడి మున్సిఫ్ మేజిస్ట్రేట్ కోర్టులో వే ప్రాక్టీసు చేయాలనీ, ఒకటవ గ్రేడ్ వకీళ్ళు రెండు జిల్లాల్ని ఎన్నుకొని సెషన్స్ కోర్టుల్లోనే ప్రాక్టీసు చేయాలనీ నిబంధనలున్నాయి. ——

దేవాలయంలో దొంగతనం

రు. 2వేల విలువగల ఆభరణాలు చోరి

జల్లెడు జనవరి 30

స్థానిక పోలీసు స్టేషన్ రోడుకు జవాబుమీదనంలో వున్న దేవాలయంలో దొంగలుపడి విగ్రహములకు తయారు చేయించిన రెండు వస్తువులు ఇతర వస్తువులు ప్రభుత్వానికి పెట్టుకున్న దరఖాస్తులు కావించిన అభ్యర్థనల దృష్ట్యా పై నిర్ణయాలు గైకొనడం జరిగిది.

రెండు, మూడు గ్రేడ్ల వకీళ్ళు ఏదోఒక జిల్లాను ఎన్నుకొని అక్కడి మున్సిఫ్ మేజిస్ట్రేట్ కోర్టులో వే ప్రాక్టీసు చేయాలనీ, ఒకటవ గ్రేడ్ వకీళ్ళు రెండు జిల్లాల్ని ఎన్నుకొని సెషన్స్ కోర్టుల్లోనే ప్రాక్టీసు చేయాలనీ నిబంధనలున్నాయి. ——

ఐక్యకాంగ్రెస్‌ను రద్దుచేసినవారే ముందు రాజీనామా యివ్వాలట

శ్రీ పిడతలరంగారెడ్డి ప్రకటనకు శ్రీ గౌతులచ్చన్న జవాబు

హైదరాబాద్, జన 30

మాజీమంత్రి శ్రీ గౌతు లచ్చన్న ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ పిడతల రంగారెడ్డి ప్రకటనకు జవాబిస్తూ ప్రదేశ్ కాంగ్రెసు పనిచేయడంపై ఫిర్యాదులు ఖిన్న వాదులు కాంగ్రెసు అధిష్ఠాన వర్గానికి చేసినా ప్రయోజనం కలుగలేదన్నారు. గత రెండేళ్ళుగా యీ అంశంపై అందరి దృష్టి కేంద్రీకరించబడుతుంది. ఈ ఫిర్యాదుల పరిష్కారాన్ని ఎ.పి.సి.సి కి సరళడమంటే ముద్దాయిని అతని కేసులో న్యాయమూర్తిని చేసినట్లవుతుంది అందువలన యీ ఫిర్యాదుల్ని ముందు తెలియజెప్పలేదనడం నిజము కాదు.

శ్రీ పిడతలరంగారెడ్డి పేర్కొన్న మరో అంశాన్ని ప్రస్తావించి ఐక్యకాంగ్రెసు పేరుతో గత జనరల్ ఎన్నికల్లో పోటీచేసి యిప్పుడు ఐక్య కాంగ్రెస్‌ను రద్దు చేసిన కాంగ్రెసు అధికారవర్గము సభ్యులే ముందు ఆదర్శవంతులై తమ స్థానాలకు రాజీనామా యిచ్చి మళ్ళీ ఎన్నికలకు నిలవాలని శ్రీ లచ్చన్న అన్నారు. రాజీనామా యివ్వడానికి తాను సిద్ధమేనని, శ్రీ పిడతల రంగారెడ్డి కూడ సిద్ధపడుతారా? అనిఆయన సవాలు చేశారు.

ప్రధాని రష్యా పర్యటన

రేడియో, టెలివిజన్, పత్రికల ద్వారా ప్రచారం నిషేధించరాదని ఒక సూచన

లండన్, జన 30

తాను రష్యా పర్యటనకు వెళ్ళే అవకాశం ఎలా వస్తుందో ఆ నూహించ జాలనుగాని రేడియో- టెలివిజన్లద్వారా సోవియట్ ప్రజలతో మాట్లాడాలని తాను కోరుతున్నానని సభలో బ్రిటిష్ ప్రధాని చెప్పాడు.

[illegible] రష్యా భాషా ప్రసంగిని చేయబడుతున్నాం, [illegible] రష్యాలో చలామణి ఉంచరు. ఈ రకంగా ఉన్న పుడు బ్రిటిష్ ప్రధాని రష్యా పర్యటనకు అంగీకరించేముందు రేడియో టెలివిజన్, పత్రికలద్వారా తన అభిప్రాయాలు నిర్దిష్ట పరచడానికి సౌకర్యాలన్న కోరాలని సివిల్ ఆస్పర్న్ అన్నాడు. మిశోయాన్ అమెరికా పర్యటనలో ఎలాంటి సౌకర్యాలు పొందాడో అలాంటి సౌకర్యాలు బ్రిటిష్ ప్రధాని రష్యా పర్యటనలో కూడా ఉండాలని ఆస్పర్న్ తెలిపాడు.

.....

శ్రీరామస్వామి ప్రాయోపవేశం 13 వ దినం

నిజామాబాదు, జన 30

హరిజన ఎం.పి, ప్రముఖ కాంగ్రెసు నాయకుడుగల శ్రీ పుల్లి రామస్వామి ప్రాయోపవేశం ప్రారంభించి నేటికి 13 వ రోజు. ఆయన ముఖమంతా ఉబ్బింది, తక్కువ బ్లడ్ ప్రెషర్‌తో ఆయన బాధపడుతున్నారు.

శ్రీ పుల్లి రామస్వామిపై జరిగిన అత్యాచారం వివరాలను తెలియజేయాల్సిందిగా కేంద్ర రైల్వే మంత్రి శ్రీ జగజీవనరాం నుండి నేడు తంతి వచ్చింది. కేంద్ర డిప్యూటీ మంత్రి అహ్మద్ మొహియుద్దీన్ నిన్న ఆయనను పరామర్శించారు.

ఈ ప్రాయోపవేశాన్ని గురించి ఆదివారంనాడు ఒక బహిరంగ సభ జరుగుతుంది.

దండకారణ్యప్రాంతంలో భూమి సాగు

లాయకీచేసే కార్యక్రమాలపై ప్రభుత్వ నిర్ణయం

న్యూఢిల్లీ, జనవరి 30

పశ్చిమ బెంగాలులో నిరాశ్రయుల శిబిరాలను 1959 జులై నెలాఖరుకు మూసివెయ్యాలన్న భారత ప్రభుత్వ నిర్ణయంప్రకారం, పశ్చిమ బెంగాలు నుంచి నిరాశ్రయులను'దండకారణ్య' ప్రాంతానికి త్వరలోనే పంపుతారు.

దండకారణ్య ప్రాంతానికి పంపే దాదాపు 35 వేల నిరాశ్రయ కుటుంబాలలో 26 వేల కుటుంబాలు వ్యవసాయదారుల కుటుంబాలే, ఆ ప్రాంతంలో నివసించే ఆదివాసులకు కూడా భూమి అవసరమవుతుంది. ఈ అవసరాలను తీర్చడానికిగాను దాదాపు 2,51,000 ఎకరాల భూమిని సాగుకు లాయకీ చేయవలసి వుంటుంది- ఈపని అంతా మూడేళ్ళ స్వల్ప కాలంలోనే పూర్తి కావలసివుంది-

మనదేశంలో యింత పెద్ద యెత్తున భూమిని సాగుకు లాయకీచేసే కార్యక్రమం యింతకుముందెన్నడూ అమలు జరగలేదు ఇందుకు మూడు పద్ధతులను అవలంబిస్తున్నారు. పూర్తి యంత్రాలను ఉపయోగించడం ద్వారానూ, 2 యంత్రాలను కొద్దిగా ఉపయోగిస్తూ, పనివారితోనూ; 3. చేతి పనిముట్లను వుపయోగిస్తూ పనివారితోను సాగిస్తున్నారు.

ఇంతపెద్ద యెత్తున యీ కార్యక్రమాన్ని అమలు జరుపాలంటే యాత్రసామగ్రి చాలా అవసరమవుతుంది ఇందుకుగాను కేంద్ర ట్రాక్టరు వ్యవస్థను చెరిక అయిదు విభాగాలను దండకారణ్య పథకం నిర్వహణ సంస్థ వినియోగించుకుంటున్నది.

మరో రెండు శాఖబుకూడా యీ సంస్థకు 1959 జూన్ నాటికి చేరుతాయి. ఒక్కొక్కశాఖలో 15 పెద్ద ట్రాక్టర్లుంటాయి. కేంద్ర ట్రాక్టరు వ్యవస్థవద్దనుంచి తీసుకున్న యీయాత్రాశాఖ విడి పరికరాల మొత్తం ఖరీదు దాదాపు 60 లక్షల రూపాయలు.

1959 అక్టోబరు నాటికి దండకారణ్య ప్రాంతంలో దాదాపు 200 ట్రాక్టర్ల వరకు పనిచేస్తూ వుంటాయి

.....

ముఖ్యమంత్రి శ్రీ నీలంసంజీవ రెడ్డి ఫిబ్రవరి 4 రాత్రి బయలుదేరి కర్నూలువెళ్ళి అక్కడనుండి శ్రీశైలం, నంద్యాలలో పర్యటించి హైదరాబాదుకు 7 వ తేదీన వస్తారు.

—...

తెలంగాణ ప్రాంతీయ కమిటీ

సమావేశం అసెంబ్లీ హాలులో ఫిబ్రవరి 18 న జరుగుతుంది.

కృశ్చేవ్ వ్యతిరేకవర్గం పై పలువురి విమర్శ

మాస్కో, జన 30

ఇటీవలగా క్రెమ్లిన్‌లో పలుకుబడిని బాగా సంపాదిస్తున్న "ప్రావ్దా" మాజీ సంపాదకుడు మిఖాయిల్ సుస్లావ్ నేడు సోవియట్ కమ్యూనిస్టు కాంగ్రెసు మహాసభలో ప్రసంగిస్తూ వ్యతిరేకవర్గం పూర్తిగా అణచివేయబడిందనీ, లెనినిస్టు నాయకత్వం తిరిగి ప్రవేశపెట్టబడిందనీ అన్నారు. కాంగ్రెసు ప్రారంభమైన యీ నాల్గు రోజులుగా మాలంకోవ్, బుల్గానిన్, మాలెంకోవ్, కాగనోవిచ్, షెపిలావ్ వర్గాన్ని అంతా దుయ్యబడుతున్నారు.

సుస్లావ్ (67) ప్రస్తుతం పార్టీ సెక్రటేరియట్‌లో కృశ్చేవ్ తరువాతిస్థానములో ఉన్నాడు. గేయవాయి, స్పిరిడోనోవ్ కూడ యీ వర్గాన్ని నేడు ఎదుర్కొన్నారు.

చిన్న మొత్తాల పొదుపు ఉద్యమ విస్తృతీకరణ

ఆంధ్రప్రదేశ్ యువజన కాంగ్రెస్ నిర్ణయం

హైదరాబాద్, జన 30

ఆంధ్రప్రదేశ్ యువజన కాంగ్రెస్ నేడిక్కడ సమావేశమై చిన్న మొత్తాల పొదుపుఉద్యమాన్ని విస్తృతము చేసి 1959 సంవత్సరాంతానికి యీ 1 లక్షను సేకరించాలని నిర్ణయించినది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరాంతంలోగా నేడు 20,000 సేకరించాలని నిర్ణయించబడింది.

యువజన కాంగ్రెసు జిల్లా కార్యదర్శులందరూ జాతీయ పొదుపు సేకరణ ఏజన్సీనిస్వీకరించాలని నిర్ణయించబడింది.

గాంధీజీకి జోహార్లు

ఐక్య కృషిద్వారా రామరాజ్యాన్ని సాధించాలని ప్రజలకు శ్రీకళావెంకటరావు విజ్ఞప్తి

హైదరాబాద్, జనవరి 30

పటంచెరులోని పరిశీలనా శిబిరానికి హాజరవుతున్న పార్లమెంట్ సభ్యులు, రాష్ట్ర శాసన సభ్యులు నేడు జాతిపిత గాంధీజీకి జోహార్లు అర్పించారు.

నగరానికి 20 మైళ్ళ దూరాన గల పటంచెరులో గాంధీ వర్ధంతి సందర్భముగా నేడు పరిశీలకశిబిరంలో సమష్టి ప్రార్థన జరిగినతరువాత అంతా గంటసేపు నూలు వడికి తరువాత శిబిర కార్యక్రమాన్ని ప్రారంభించారు.

నేటి శిబిర కార్యక్రమానికి అధ్యక్షత వహించిన మాజీ స్పీకర్ శ్రీ రొట్టం లక్ష్మీనరసింహం దొర, (ఎం. ఎల్. ఏ) కమ్యూనిటీ అభివృద్ధి కార్యక్రమం ప్రజలలో చాలా చైతన్యాన్ని కల్గించినదన్నారు. ఈ కార్యక్రమాన్ని పూర్తి చేయడానికి దేశంలోని మనుష్యశక్తిని పూర్తిగా వినియోగించుకోవాలన్నారు.

ప్లానింగ్ మంత్రి శ్రీ వి. బసవరాజు చర్చను ప్రారంభిస్తూ పొదుపు చేసి జాతీయ ప్రణాళికకు సహాయపడవలసిన అవసరాన్ని పేర్కొన్నారు

శ్రీ రఘుబీర్ సాహై, ఎం. పి. (ఉత్తరప్రదేశ్) ఆహారోత్పత్తిని అధికం చేయాలన్నారు. శ్రీ తంగమణి ఎం పి (తమిళనాడు) పెద్ద ఎత్తున జాతీయీకరణ కార్యక్రమాన్ని చేపట్టాలని, పబ్లిక్ రంగంలో పరిశ్రమలకే ప్రాధాన్యం యివ్వాలని అన్నారు, శ్రీ ఎం. మాథూర్, ఎం పి. (రాజస్థాన్) సహకార వ్యవస్థను అభివృద్ధి పరచాలన్నారు-

ఢిల్లీ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మప్రకాశ్, ఎం పి. హిందీలో మాట్లాడుతూ వ్యవసాయ, సహకార రంగాల అభివృద్ధికి కృషి జరగాలన్నారు.

రాష్ట్ర శాసన సభలోని స్వతంత్ర పక్షం నాయకుడు శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య శాసన సభ్యులు కమ్యూనిటీ అభివృద్ధి పనిపట్ల ఎక్కువ శ్రద్ధవహించాలనీ, పరిపాలనాసంబంధమైన జాప్యాన్ని తొలగించాలనీ అన్నారు. శ్రీమతి టి లక్ష్మీకాంతమ్మ, (ఎం ఎల్ ఏ) అభివృద్ధి కార్యక్రమాలలో ప్రజలు ఎక్కువశ్రద్ధ తీసుకొనేటట్లు వారిని ప్రోత్సహించాలన్నది.

బుధవారం రాత్రి శిబిరంలో కిళాంబి రాజకుమారి భరత నాట్య ప్రదర్శన జరిగింది.

బహిరంగ సభలో జోహార్లు

నేటి సాయంత్రం గాంధీ వర్ధంతి సందర్భంగా గాంధీ జ్ఞాన మందిర్ మరియు సర్వోదయ మండలి సమష్టి యాజమాన్యంలో శ్రీకృష్ణదేవరాయ ఆంధ్రభాషా నిలయంలో రెవిన్యూ మంత్రి శ్రీకళా వెంకటరావు అధ్యక్షతలో సభ జరిగింది

భారతదేశంలో రామరాజ్యాన్ని స్థాపించడమే గాంధీజీ ఆశయమని శ్రీకళా అన్నారు. ఆయన ప్రథమ ఆశయం నెరవేరి స్వరాజ్యం రావడంతో యిక రామరాజ్య ఆశయం నెరవేరాలి ఈ ఆశయ సాధనకు అంతా ఐక్యంగా పనిచేయాలి

"చేయండి లేక చావండి" అని 1942 ఆగస్టు 8 వ తేదీన మహాత్మా గాంధీ దేశానికి యిచ్చిన పిలుపు నేటికి సరియైన నినాదమే నన్నారు

చిన్న మొత్తాల పొదుపుఉద్యమ ఆర్గనైజర్ శ్రీ సత్యనారాయణ యీ సమావేశంలో ప్రసంగిస్తూ చిన్న మొత్తాల పొదుపు పథకాల్ని వివరించారు.

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ నూకలం మచందారెడ్డి కూడ ప్రసంగించారు ప్రదేశ్ యువజన కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ వి. జనార్దనరెడ్డి అధ్యక్షత వహించారు.

మధ్య ప్రదేశ్‌లో శ్రీ ధేబర్ పదయాత్ర ప్రారంభం

భోపాల్, జన 30

అధిక [illegible] శాస్త్రిని పారదోలేందుకు మధ్య ప్రదేశ్ మారుమూల జిల్లా ప్రోత్సాహం కల్పించే నిమిత్తం కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ యు. ఎన్ ధేబర్ ఈవేళ పదయాత్ర ప్రారంభించారు. శ్రీ ధేబర్ వెంట చాలమంది కాంగ్రెసు ప్రముఖులూ పదయాత్ర ప్రారంభించారు.

ఈ పదయాత్ర ఆరుదివాలు సాగుతుంది. ఇందులో 8 మంది 2 వేల మంది పాల్గొంటారని తెలుస్తున్నది. ముఖ్యమంత్రి డా॥ కె. ఎన్- కట్జూ, మంత్రులు ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు సేఠ్ గోవిందదాస్, ఎం-పీలు, ఎం-ఎల్-ఏలు యీ పదయాత్రలో పాలుపంచుకొంటారట. రాష్ట్రంలో ఉన్న 1200 మండల కమిటీల అజమాయిషీ ప్రాంతాల్లో యీ పదయాత్ర జరుగుతుంది.

నాగపూర్ కాంగ్రెసు తీర్మానం ప్రచారం నేడే పదయాత్ర జరుగుతున్నది ఈపదయాత్ర నిమిత్తం శ్రీ ధేబర్ నిన్న గ్వాలియర్ వచ్చి 12 మైళ్ళ దూరానగల బరాయ్ గ్రామానికి వెళ్ళాడు.

ఎడంబరో డ్యూక్

బొంబాయి, జన 30

ఎడింబరో డ్యూక్ ప్రత్యేక విమానంలో నేటి సాయంత్రం ఔరంగ

సంస్కృత భాష భారతీయ భాషలకు మూలం

హోంమంత్రి (శ్రీ) కొండా వెంకట రంగారెడ్డి అభిభాషణ

[ఒ-వి]

హైదరాబాద్, జన 30

భారతీయ నాగరకతకూ, భారతీయ భాషలకూ ప్రాణంవంటిది సంస్కృత భాష. అది లేనిది యే భాషా భారతఖండంలో సజీవంగా నిలువలేదు. మన పెద్దలందరూ యుగాంతరాలుగా కాపాడుతూవచ్చిన భారత సంస్కృతిని స్వతంత్ర భారతంలో మనం సంస్కృతం నేర్చుకుని పోషించి ఫలింపచేయాలి. అని ఆంధ్రప్రదేశ్ హోంమంత్రి హైదరాబాదు కేంద్ర సంస్కృత విద్యాసమితి శాశ్వత పోషకులూ అయిన (శ్రీ) కొండా వెంకట రంగారెడ్డి ఆంధ్రరాజధాని నగరంలో కేంద్రసంస్కృత విద్యాసమితిచే ఆసఫ్ నగర్ం బస్తీలో స్థాపితమైన సంస్కృత పాఠశాలకు ప్రారంభోత్సవం చేస్తూ వెల్లడించి కేంద్ర సంస్కృత విద్యా సమితి సంస్కృత భాషాభివృద్ధికిగాను చేస్తున్న కృషిని అభినందించారు.

అంతకుపూర్వం సమితి సభ్యులైన (శ్రీ) కప్పగంతుల లక్ష్మణశాస్త్రి సమితి కార్యక్రమాలను ఇంతవరకు అది స్థాపించిన 28 పాఠశాలల వివరాలను గూర్చి ప్రసంగించారు.

సమితి కార్యదర్శి (శ్రీ) సౌందర రాజన్ ప్రసంగిస్తూ (శ్రీ) రంగారెడ్డి యొక్కయూ, వారి కుటుంబీకుల యొక్కయు శుభహస్తములతో ప్రారంభించిన 8,4 సంస్కృత పాఠశాలలు సర్వతోముఖంగా కొనసాగుతూ అభివృద్ధిని గాంచినాయనీ ఈ భారత రిపబ్లిక్ దినోత్సవ సందర్భంలో మంత్రి ప్రారంభించిన యీ పాఠశాలగూడా దినదినాభివృద్ధి గాంచగలదని ఆశిస్తూ మంత్రిని అభినందించారు.

పాఠశాల ఉపాధ్యాయులు (శ్రీ) మాన్ వెంకట రాఘవాచార్యులు సంస్కృతములో మంత్రికి సన్మాన పత్రం సమర్పించారు.

సంస్కృతాంధ్రకవులూ, విద్వాంసులూ అయిన (శ్రీ) అవధానం చంద్రశేఖరశర్మ సంస్కృత భాషా ప్రాశస్త్యాన్ని గూర్చి ప్రసంగించారు.

ఆసఫ్‌నగర వాస్తవ్యులు (శ్రీ) దడువె నరసింహులు అధ్యక్షతలో యీ సమావేశం యేర్పాటు చేయబడింది. (శ్రీ) రంగారెడ్డి త్రివర్ణ పతాకను యెగురవేశారు.

సభకు సమితి సభ్యులు దేవాదాయ శాఖ డైరెక్టర్ అయిన రాజాత్రియంబకలాల్ (శ్రీ) కంది శ్రీనివాసరావు తదితరులు పలువురు విచ్చేశారు. (శ్రీ) దడువె నరసింహులు సభ్యులకు కృతజ్ఞతలు చెప్పారు.

బొగ్గుగనుల కార్మికుల కష్టనష్టాలు

హైదరాబాద్, జనవరి 30

ఆంధ్రప్రదేశ్ బొగ్గుగనుల వర్కర్ల ఫెడరేషన్ అధ్యక్షుడు ఐ. ఎన్. టి. యు. సి- రాష్ట్ర శాఖ అధ్యక్షుడునగు (శ్రీ) టి. సంజీవరెడ్డి ముఖ్యమంత్రి (శ్రీ) నీలం సంజీవరెడ్డిని కలిసి బొగ్గుగని కార్మికుల కష్టనష్టాలను వివరించారు. ఫిబ్రవరి 17 వ తేదీ ఉదయం ఫెడరేషన్ ప్రతినిధి వర్గాన్ని కలియడానికి ముఖ్యమంత్రి అంగీకరించారు.

8 వ వారము

మూవీస్టార్స్

ఆఖరి దావ్

శ్రీ॥ నూతన్, శేఖర్, జానకీదేవి.

దర్శకత్వం: మహేష్‌కౌల్.

సంగీతం: మదన్ మోహన్.

జమ్ఖు టాకీస్

హైదరాబాద్.

ఉదయం 8-30, 12-15, 9-30.

(PAL)

విళంబి సం॥ పుష్య శుక్ల సప్తమి
శ 1-38 వారతి తె 4-18
ఉ 10-4 మొ: 12-10 వరకు
(శాలివాహన శకము: 11-11-1880)
1959 జనవరి 31 శనివారము

సేవ, విలువలు

"వ్యక్తిభేదము, శక్తిభేదము ననుసరించి సేవాభేదముగూడ నుండును. కాని వేతనము మాత్రము సర్వులకు సమానముగనే యుండవలెను. ప్రతివ్రేలు ఎక్కువ తక్కువగా ఉపయోగపడుచున్నను అన్నియు సమానమే. సమాజములో ప్రతి వాని సేవా కార్యములు భిన్నముగా నుండవచ్చును. అయితే అందరి ఆర్థిక విలువలు సమానముగా నుండవలెను."

వినోబా.

గోలకొండ పత్రిక

ఫోన్. నెం. 3280

1959 జనవరి 31

శనివారము

ఉపాధ్యాయుల వేతనాలు

మన దేశములో ఉపాధ్యాయుల వేతనాలను పెంచవలసిన ఆవశ్యకత ఎంతయోకలదు. ఈనాటి జీవన ప్రమాణమును దృష్టిలో నుంచుకొని నప్పుడు, ఉపాధ్యాయులకు యిచ్చుచున్న వేతనాలు చాల స్వల్పముగానున్నవి. ఉపాధ్యాయవృత్తిప్రాధాన్యమును గూర్చి మనము యెన్ని ఉపన్యాసాలు గావించినప్పటికిని, సగము కడుపుమాత్రమే నిండిన ఉపాధ్యాయ కుటుంబాలకు అందు వలన కలుగు ప్రయోజనము శూన్యము. విశేషించి ప్రాథమికోపాధ్యాయుల పరిస్థితి చాలకష్టముగానున్నది. పోస్టల్ శాఖ వంటి శాఖలలో అందరికన్న క్రింది తరగతి ఉద్యోగులకు యిచ్చు చున్న వేతనాలు ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయుల వేతనాలకన్న హెచ్చుగానున్నవి. సాధారణముగా కార్మికులు, యీ ఉపాధ్యాయులకన్న యెక్కువ సంపాదన చేయ కలుగుచున్నారు.

సరియైన వేతనాలులేక తమ కుటుంబాలకు సక్రమ పోషణలేక, మానసికముగా చితికిపోయిన పరిస్థితిలో ఉపాధ్యాయుడు, తనకర్తవ్యమును సక్రమముగా నెరవేర్చజాలడు. మానసికమైన సంతృప్తి ఉపాధ్యాయునికి మిక్కిలి అవసరము. వారి ఆర్థిక పరిస్థితి యీ సంతృప్తికి అనుగుణముగా నుండవలెను. విద్యార్థి జీవనములో ప్రాథమికదశ మిక్కిలి ముఖ్యమైనది. ఈ దశలోనే ఉత్తమ సమర్థతకలిగిన ఉపాధ్యాయుల ఆవశ్యకత యెక్కువగా కలదు. ఈ దశలో నేసరియైనవారు ఉపాధ్యాయవృత్తికి లభించనందు వలననూ, వృత్తిలో నున్నవారు అసంతృప్తులై యున్నందు వలననూ, భావి తరముల అభివృద్ధికి అపారమైన హానికలుగుచున్నది.

ప్రాథమిక దశలోనే, కాక ఉన్నతపాఠశాల మరియు కళాశాలల దశలోకూడ ఉపాధ్యాయులకు లభించుచున్న ప్రతిఫలము యేమంత సంతృప్తికరముగా లేదు (కొన్ని కళాశాలలలోతప్ప) దేశాభ్యుదయమును కాంక్షించి యీపరిస్థితిని అభివృద్ధి చేయవలసి యున్నది. ఉపాధ్యాయవృత్తికి కావలసిన ప్రతిభావంతులు సాధారణముగా యీ వృత్తిలో ప్రవేశించుటకుఇష్టపడుటలేదు. ఇందుకు కారణము అసంతృప్తికరమైన వేతనాలేనని నిస్సందేహముగా చెప్పవచ్చును. తగినవారు లభించనప్పుడు యెటువంటివారుదొరికినప్పటికిని, వారిని ఉపాధ్యాయులుగా నియమించుట జరుగుచున్నది. ఇందువలన విద్యాప్రమాణాలు దెబ్బతినుచున్నవి పోలీసుశాఖకు, ఆబ్కారీశాఖకు ఉపయుక్తమైనవారు ఉపాధ్యాయ వృత్తికి అర్హులు కారని ప్రత్యేకముగా చెప్పవలసిన పనిలేదు.

క్రొత్తఢిల్లీలో ప్రాథమిక మరియు ఉన్నత పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులకు పారితోషికములను యిచ్చుచు రాష్ట్రపతి రాజేంద్రప్రసాద్ గారు తమ ప్రసంగములో"... ...ఉపాధ్యాయులకు న్యాయము కలుగజేయుటలోమనఆర్థిక పరిస్థితి ప్రతిబంధక మగుచున్న మాట నిజమే. కాని సాధ్యమైనంతవరకు వారికి న్యాయము కలుగజేయుట కొరకు కృషి చేయవలెను. కేంద్ర ప్రభుత్వము మరియు రాష్ట్ర ప్రభుత్వాలు వివిధ రంగాలలో అధిక వ్యయభారము మోయవలసి వచ్చుచున్నప్పటికిని, యీ సమస్యను సానుభూతితో పరిశీలించుచున్న సంగతి నాకు తెలిసి యున్నది. తత్ఫలితముగా అనేక రాష్ట్రాలలో ఉపాధ్యాయుల వేతనాలు కొంత పెరిగినవి. ఈ విషయమై ఇక ముందుగూడ ఇదే విధమైన దృక్పథము అవలంబించుట జరుగగలదని నాదృఢ విశ్వాసము" అని తెలిపియున్నారు. రాష్ట్రపతి చెప్పినమాటలు గమనించదగియున్నవి. ఆంధ్రప్రదేశ్‌లో పేకమిటి ప్రతిపాదనల పట్లఉపాధ్యాయులు తీవ్ర అసంతృప్తిని వెల్లడిచేసియున్నారు. పేకమిటి ప్రతిపాదనలు ఉపాధ్యాయులకు తగిన న్యాయము కలుగజేయుటలేదు. ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము యీ విషయమై సానుభూతితో పునరాలోచించవలసియుండును.

ఆరవ అఖిల భారత చేనేత వారోత్సవాలు

ఫిబ్రవరి 8వ తేదీన ప్రారంభం

న్యూఢిల్లీ, జనవరి 30

ఆరవ అఖిల భారత చేనేత వారోత్సవాలు దేశవ్యాప్తంగా ఫిబ్రవరి 8వ తేదీన ప్రారంభమౌతాయి.

ఈ సందర్భంలో బహిరంగసభలూ, ఉత్సవాలూ ప్రదర్శనలూ విక్రయ కేంద్రాలదీపాలంకరణ,వివిధసాధనాల ద్వారాచేనేతకు ప్రచారం సాగుతుంది.

వివిధ రాష్ట్రాల రాజధానులలోనూ, చేనేత పారిశ్రామిక పరిశ్రమ కేంద్రాలలోనూ చేనేత కార్మికులకు పోటీలుజరపి, మేలిరకం నమూనాలలో చేనేత వస్త్రాలను ఉత్పత్తి చేసిన వారికి బహుమతులు పంచి పెడతారు.

రావల్పిండివద్ద విమాన ప్రమాదంలో 7 గురి మృతి

కరాచీ, జన 30

పాకిస్థాన్ ఏర్‌ఫోర్స్‌కు చెందిన ఒక విమానం రావల్పిండివద్ద ప్రమాదానికి గురైనందున 7 గురు చనిపోయారు. చనిపోయినవారిలో ఇద్దరు అమెరికన్లు, మిగిలినవారు పాకిస్థానీయులే- ఈఅమెరికన్లుఅమెరికాసైనిక సహాయసంస్థా విభాగానికిచెందినవారట.

"భావదారిద్ర్యం వల్లనే సాహిత్యం నీరసిస్తున్నది"

భారతీయ రచయితల సమితి సభలో డాక్టర్ పుట్టపర్తి శ్రీనివాసాచారి ఉద్ఘాటన

విశాఖపట్టణం, జన 30

"రాజకీయ స్వాతంత్ర్యం లభించినా, మనకు భావదాస్య విమోచనం కలుగలేదు భావస్వాతంత్ర్యం లేనివాడు ఉత్తమసాహిత్య నిర్మాణానికి అర్హుడు కాలేడు. యావత్ప్రపంచ దృష్టికి దాగల గ్రంథాలు తెలుగులో ఎన్ని వెలువడుతున్నాయి? ఏవీకనిపించడంలేదు. ఇందుకు కారణం భావదారిద్ర్యమే" అని యీనెల 25న ఇచట జరిగిన భారతీయ రచయితల సమితి ద్వితీయ వార్షికోత్సవాలకు అధ్యక్షత వహిస్తూ ఆంధ్ర పురావస్తు తత్వశాఖ డైరెక్టర్ డాక్టర్ పుట్టపర్తి శ్రీనివాసాచారి ఉద్ఘాటించారు.

విశాఖపట్టణ సమితి శాఖ అధ్యక్షులు శ్రీ ఆర్. పాండురంగారావు స్వాగతం చెప్పారు.

ఆంధ్రప్రాంతంలో జరిగిన సాహిత్యాభివృద్ధిని చారిత్రికంగా పరిశీలిస్తూ డాక్టర్ శ్రీనివాసాచారి ఆంధ్రప్రాంతంలో నన్నయకు పూర్వమే పాళీ ప్రాకృత భాషలలో అఖండ సాహిత్య సృష్టి జరిగిందనీ, అగ్యామణి, నాగార్జునుడు చర్కని సాహిత్యాన్ని సృష్టించారనీ అన్నారు. ప్రపంచంలోని అనేక దేశాలకు చెందిన సౌందర్యోపాసకులు ఆంధ్రనుఆనాడు అనుసరించేవారనీ అన్నారు పాశ్చాత్యవ్యామోహాన్ని తీవ్రంగా విమర్శిస్తూ ఈనాడు పాశ్చాత్యులు వచ్చి గుర్తు చేయనిదే మనలోని విశిష్టతను మనం గుర్తించడానికి వెనుదీస్తున్నామనీ అంతకు పూర్వం అనేకమంది దేశీయ చరిత్రకారుల ప్రభుత్వదృష్టికి తీసుకు రాదలచినా వినిపించుకోని అధికారులు ఆలంపురంలోని శిల్పాల విశిష్టతను వెన్నిల్వేరియానుండి వచ్చిన ఒక అమెరికన్ రచయిత్రి కృషిఫలితంగా మాత్రమే గమనించారనీ చెప్పారు. ఆత్మవంచన, ప్రచారదృష్టులు స్థానే సాహిత్యరంగంలో నిర్మాణాత్మక దృష్టి సృజనాత్మక కృషి అవసరమనీ ఆయన పేర్కొన్నారు. [illegible]

భారతీయ రచయితల సమితులు (శ్రీ) భండారు సదాశివరావు ఉపన్యసిస్తూ అనుభూతి ప్రధానమైన సాహిత్యం పెంపొందాలని అన్నారు. సాహిత్యం సమాజ స్థాయినిబట్టి వుంటుందనీ, ఉత్తమ సాహిత్య నిర్మాణానికి ఉత్తమ సమాజమూ, జీవితానికొక తత్వమూ, తత్వోపాసనకూడా కావాలన్నారు.

ఉత్తమ సాహిత్యానికి ప్రయోజనమంటూ ఉండాలి. ఆ ప్రయోజనం ధర్మయుక్తమైనదిగా వుంటుంది. రచయితలు మన జీవితాన్ని పలకాలి. ఇదే రచయితలసమితి లక్ష్యం అని శ్రీ సదాశివరావు అన్నారు.

కార్యవర్గ సభ్యులు (శ్రీ) కె. శారానాథ్ ప్రసంగిస్తూ ఎట్టి త్యాగాలకైనా సిద్ధపడి దేశసమైక్యతను నిలబెట్టే విధముగా ప్రజలను సమాయత్తపరచే బాధ్యత పత్రికా రచయితలమీదవున్నదన్నారు.

"శారద" మాసపత్రిక సంపాదకులు (శ్రీ) చంద్రమౌళి వెంకట కృష్ణ కథా సాహిత్యం గూర్చి ప్రసంగిస్తూ మన కథానికలమీద పాశ్చాత్య ప్రభావాన్ని తొలగించుకోవలసిన ఆవశ్యకతను వివరించారు. నేడు నానాటికీ జీవరహితమైన కథలు రావడానికి ముఖ్యకారణం ఒక ఆదర్శము, ప్రయోజనమూ లేకుండా రచనలు చేయడమేనన్నారు- ఉదాత్తభావంగాని, నీతిగాని ఉండే కథలుమాత్రమే శాశ్వతముగా వుండగలుగుతాయని అన్నారు-

సమితి కార్యదర్శి శ్రీ మన్నవ గిరిధరరావు మనలను మనం అర్థం చేసుకోవడంకోసమే సమితి ఏర్పడిందన్నారు- 1956 లో 24 మంది సభ్యులతో సమితి ఆరంభమయింది- ఇపుడు ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలలోనూ 250 మంది సభ్యులున్నారు- హైదరాబాద్, విశాఖపట్టణం, గుంటూరు, నిడ్దిపేటలలో సమితిశాఖలు ఏర్పడి పని చేస్తున్నాయి-

విశాఖపట్టణం సమితి ఉపాధ్యక్షులు డాక్టర్ ఎన్- వి- రాఘవాచారి వందన సమర్పణతో సభ ముగిసింది-

"లిపి సంస్కరణ యావద్భారత స్థాయిలో జరగాలి"

"నేడు ఆంధ్ర కర్నాటక భాషల లిపి సంస్కరణకై ప్రయత్నాలు జరుగుతున్నాయి- ఇది సమగ్రమైన ప్రయత్నం కాదు- ఏనాటికైనా భారతీయ భాషలన్నిటికీ ఒకేలిపి ఉండటం శ్రేయస్కరం- కనుక లిపి సంస్కరణ ప్రయత్నాలు యావద్భారత స్థాయిలోజరగాలి" అనిభారతీయరచయితల సమితి సర్వసభ్య సమావేశంలో ఏకగ్రీవంగా తీర్మానించబడింది-

నూతన సంవత్సరానికి ఈ దిగువ పేర్కొనబడిన కార్యవర్గం ఎన్నుకోబడింది: అధ్యక్షులు - భండారు సదాశివరావు, [విశాఖపట్టణం], ఉపాధ్యక్షులు: పరాశరం గోపాలకృష్ణమూర్తి [సిద్ధిపేట], కార్యదర్శులు : మన్నవ గిరిధరరావు [గుంటూరు], చంద్రమౌళి వెంకటకృష్ణ [సికింద్రాబాదు], కోశాధికారి: సానె కంటి హనుమంతరావు [గుంటూరు], మరో 8 గురు సభ్యులు-

---

ఇండియా పర్యటనకై ఐక్ కు తూహాలం

కాని అవకాశాలున్నట్లు కనుపించడంలేదని వివరణ

వాషింగ్టన్, జనవరి 30

భారత దేశంలో పర్యటించి 18 నెలలక్రితం అమెరికాలో పర్యటించిన భారత ప్రధాని (శ్రీ) నెహ్రూపట్ల గౌరవాదరాల్ని వెల్లడించాలన్న కుతూహలాన్ని అమెరికా అధ్యక్షుడు ఐసెన్‌హోవర్ వెల్లడిస్తున్నాడు. అయినా ఐక్ భారతదేశ పర్యటన కొనసాగేందుకు చాలా ఆటంకాలున్నాయని వైట్ హౌస్ ప్రతినిధులు చెబుతున్నారు.

అమెరికా రాజ్యాంగం ప్రకారం అధ్యక్షుడు రాజ్యాంగాధిపతిమాత్రమే కాక కార్యనిర్వాహకాధికారి కూడా- రక్షణ, శాసన వ్యవహారాలు అన్నీ ఆయన ఆధిపత్యంలోనే జరుగుతాయి. అందుకని ఎక్కువకాలం దేశంవిడిచి వెళ్ళే అవకాశంఉండదు. భారతదేశములో ఐక్ పర్యటనకు రావడం ఒక వేళ జరిగితే అదే ప్రథమ పర్యాయం కాబట్టి ఎక్కువ వ్యవధి వినియోగించకపోతే బాగుండదని భావించబడుతున్నది.

ఇక ఐసెన్‌హోవర్ ఇండియాకు బయలుదేరితేపాకిస్థాన్ తాయిలాండ్ ఫిలిప్పీన్స్ మున్నగు అనేక దేశాలలో కూడా పర్యటించక[illegible]తే మర్యాదగా [illegible] దేశాలు మున [illegible] పర్యటన జరిపి [illegible]ను బాధిస్తు [illegible] పని [illegible] లేదని తెలుస్తున్నది.

అయినా అమెరికా కాంగ్రెసు సెషన్ జరుగని సమయంలో ప్రాచ్య ప్రాంతంలో ఏదైనా సీటో సమావేశాలు జరిగితే ఆ అవకాశాన్ని వినియోగించుకొని ఐక్ ఇండియా పర్యటనకు రాగల పరిస్థితి ఏర్పడవచ్చునని అంటున్నారు. ఒక వేళ ఇండియా పర్యటనకు ఐక్ వచ్చినా ప్రభుత్వం జరిపేవిందులు, సమావేశాలకు చాలాపరిమితంగా హాజరుకాగలడట.

కమ్యూనిస్టుపార్టీనుండి 30మంది రాజీనామా

ప్రొద్దుటూరు, పాలడుగు, మాధవాపురం గ్రామాలలో

(మా విలేఖరి) ఖమ్మం, జనవరి 31

ఖమ్మం జిల్లాలో ప్రొద్దుటూరు గ్రామస్థుడు తుడుం చంద్రయ్య కొల్లి వెంకయ్య, కంబాల పుల్లయ్య, కన్నెపోగు శేషయ్య,తుడుం శేషయ్య మున్నగు పన్నెండుమంది కమ్యూనిస్టు కార్యకర్తలు పార్టీసభ్యత్వానికి రాజీనామా యిస్తూ కాంగ్రెసు సభ్యత్వం ఇప్పించవలసినదిగా జిల్లా కాంగ్రెసు అధ్యక్షులను కోరుతూ ఈ క్రింది విధంగా ప్రకటిస్తున్నారు.

"కొంతకాలము నుండి మేము కమ్యూనిస్టుపార్టీ సభ్యులముగా పని చేస్తూ వస్తున్నాము. ఇటీవల ఆ పార్టీ కార్యకలాపములు వారి నిరంకుశ పాశిక దౌర్జన్య విధానము ఊర్ధ్వధోరణివట్ల మాలో విసుగు జనించి ప్రమాదకరమయిన వారి బారినుండి తప్పించుకొనడానికి నిశ్చయించుకొని ఆ పార్టీకి రాజీనామా యిస్తూ, దేశ సమైక్యతకు సుస్థిర శాంతి భద్రతలకు కృషిచేస్తున్న కాంగ్రెసు సంస్థలో మాకు స్థానం కల్పించి, సభ్యత్వంఇప్పించవలసినదిగా కోరడమయినది.

ఇంకా కమ్యూనిస్టు పార్టీలో పని చేస్తూ ఆ పార్టీవారు విధించు అవినీతి, దౌర్జన్య, హింసామయ విధానాలకు బద్ధులయి కోలుకోలేక, విధిలేక కల్లోలంలో వుంటూన్న సోదర పార్టీ కార్యకర్తలు ఉపేక్షించక పార్టీకి తగు సమాధానం చెప్పి వెంటనే బయటపడి ప్రమాదంనుంచి తప్పుకొని సామ్యవాద ప్రజాస్వామిక సంఘటిత శక్తియైన కాంగ్రెసుసంస్థలో చేరవలసినదిగా కోరుచున్నాము".

మధిరతాలూకా పాలడుగు, మాధవాపురం గ్రామాలనుంచి మరో పదిహేడుమంది కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు పార్టీనుంచీ, దానికనుబంధ సంఘంగా చలామణీ అవుతున్న రైతు సంఘంనుంచి రాజీనామా పత్రాలు దాఖలుచేస్తూ కాంగ్రెసు సభ్యత్వం యిప్పించవలసినదిగా జిల్లా కాంగ్రెస్ సంఘాన్ని అభ్యర్థించారు.

గ్రామాలలో కమ్యూనిస్టులు చేసే రకరకాల దౌర్జన్యచర్యలు, అలజడులకు ప్రజాసమూహం విసుగెత్తారు. కార్యకర్తలుగావున్న వారు వారివిధానాలకు ఆశేశాలకూ భయపడి, జంకి అనుసరించలేక మువ్వురంగా రాజీనామాలు రాశాలుచేస్తూ కాంగ్రెసు సంస్థ నిర్మాణ కార్యక్రమంపై దృష్టి సారించి సభ్యులు కాగోరుతున్నారు-

ఇటీవల ఖమ్మం జిల్లా కాంగ్రెసు అధ్యక్షులు మధిరతాలూకాలో సుమారు పదిహేను గ్రామాల వరకు పర్యటించినప్పుడు వెళ్ళిన ప్రతిగ్రామంలో ప్రజలు గ్రామాలలో కమ్యూనిస్టులు జరుపుతున్న చర్యలు వారి కష్టనష్టాలనుగురించి చెప్పుకున్నారు ఇంకా కొందరు కార్యకర్తలు ఉత్సాహంతో అధ్యక్షులను కాంగ్రెసు సభ్యత్వం యిప్పించవలసినదిగా కోరారు.

బిర్లాభవనం, రాజఘాట్లలో ప్రార్థనలు, సూత్రయజ్ఞం

యావద్దేశంలోను మృతవీరులకు స్మృత్యంజలి

న్యూఢిల్లీ, జనవరి 30

ఈ ఉదయం మృతవీరుల సంస్మరణ దినం సందర్భంగా యావద్భారతంలోను 11 గంటలకు రెండు నిముషాలపాటు శ్రద్ధాంజలి ఘటించబడింది.

ఢిల్లీలో జాతిపిత గాంధీజీ సమాధిపై రాష్ట్రపతి డా॥ రాజేంద్రప్రసాద్ పుష్పగుచ్ఛం ఉంచారు- సైనిక,నౌకా, వైమానిక దళాలవారు గౌరవ వందనం సమర్పించారు-

నగరంలో పలుశాఖలనుండి శతఘ్నులు ప్రేల్చడం ద్వారా మౌన ప్రార్థన సమయం తెలియబరచబడింది- తిరిగి రెండు నిముషాల అనంతరం శతఘ్నులు ప్రేలాయి-

పదకొండు సంవత్సరాల క్రితం "హా రాం" అంటూ మహాత్ముడు నేల కొరిగినచోట బిర్లాభవనంలో నేడు జరిగిన ప్రార్థనల్లో ప్రధాని నెహ్రూ ప్రభృతులు పాల్గొన్నారు- తర్వాత రాజఘాట్‌లో సూత్రయజ్ఞంలో కూడా ప్రధాని చేరారు-

ఈ ఉదయం నుండి రాజఘాట్‌లోని మహాత్ముని సమాధివద్దకు పురుషులు, స్త్రీలు, శిశువులు అశ్రులగోపాలంచేరి ప్రదక్షిణించి తమ భక్త్యంజలు అర్పించారు-

రాజఘాట్‌కువచ్చి బాపూజీసమాధిమీద పుష్పమాలలుంచిన వారిలో ఉపరాష్ట్రపతి డా॥ రాధాకృష్ణన్, ప్రధాని నెహ్రూ, ఢిల్లీ మేయర్ శ్రీమతి అరుణా అసఫ్‌అలీ మున్నగు వారున్నారు.

అలిండియా రేడియో వారు ప్రత్యేక స్మారక కార్యక్రమాన్ని ప్రసారం చేశారు. మహాత్ముని అభిమాన పాత్రగల గీతాలు, ఇతరగీతాలు ప్రసారం చేయబడ్డాయి.

హైదరాబాద్‌లో

స్వాతంత్ర్య సమరంలో అసువులను బాసిన వీరుల స్మృత్యర్థం హైదరాబాద్, సికింద్రాబాద్ జంట నగరాల్లో 11 గంటలకు రెండు నిముషాలపాటు మౌన ప్రార్థనలు జరిగాయి 11 గంటలు కొట్టగానే ఫతేమైదాన్‌లో వెస్టిండీస్, హైదరాబాద్ జట్లమధ్య నేడు ప్రారంభమైన క్రికెట్ ఆట రెండు నిముషాలు నిలిపివేయబడింది రోడ్లపైన ట్రాఫిక్ నిలిచిపోయింది ప్రభుత్వ కార్యాలయాల్లో విద్యాసంస్థల్లో, ఇతర వ్యాపార వ్యవస్థల్లో పనిచేస్తున్న వారంతా ఆ సమయానికి పని ఆపుచేసి మృతవీరులకు శ్రద్ధాంజలి ఘటించారు.

ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో ఉదయం 11 గంటలు కొట్టగానే ప్రస్తుత చీఫ్ జస్టిస్ శ్రీ పి. చంద్రారెడ్డి, జస్టిస్ భీమశంకరం, జస్టిస్ పి జగన్మోహన్‌రెడ్డి, తదితర న్యాయవాదులు, ఉద్యోగులు, ఇతరులూ అంతా లేచినిలువబడి రెండు నిముషాలు మౌనప్రార్థన జరిపారు- క్రిమినల్ కేసు విచారిస్తున్న యీ పూర్తిబెంచి తిరిగి 2నిముషాల అనంతరం విచారణ ప్రారంభించింది- ఇతర న్యాయస్థానాలలో కూడా ఇలా మౌనప్రార్థనలు జరిగాయి-

ఇలాగే బొంబాయి, మద్రాసు, కలకత్తా, చండీఘడ్, కటక్, మైసూరు తదితర ప్రధాన నగరాలనుండికూడా మృతవీరుల సంస్మరణదిన ప్రార్థనలను గూర్చిన వార్తలు వచ్చాయి.

కమ్యూనిస్టయితే తప్పులు చేయరా?

"అయితే మీరెందుకు స్టాలిన్‌పై ధ్వజమెత్తారు?": క్రుశ్చేవ్‌పై 'అల్ అహ్రాం' తీవ్రవిమర్శ

కెయిరో, జన 30

"కమ్యూనిస్టయినంత మాత్రాన నిర్దుష్టంగాఉంటాడనటంతప్పు. తప్పుడు విధానాలను అనుసరించితే కమ్యూనిస్టుల్ని విమర్శించడం కూడా పొగబాటని రష్యాప్రధాని నికిటాక్రుశ్చేవ్ భావించడం కూడదు. కమ్యూనిస్టు పక్షంవారైతే 31 సంవత్సరాల పాటు అధిపతిగా ఉన్న స్టాలిన్‌మీదనే పక్షపాతధమంగా విప్లవించింది క్రుశ్చేవేకదా" అని కెయిరోవార్తాపత్రికఅల్ అహ్రాం నికిటా క్రుశ్చేవ్ మీద1590మాటలుగల తీవ్రవిమర్శనుప్రకటిస్తూ పేర్కొన్నది

అల్ అహ్రాంపత్రిక ఎడిటర్ హసనేన్ హీకల్ ఐక్యఅరబ్‌రిపబ్లిక్ అధ్యక్షుడు నాసర్‌కు చాల సన్నిహిత మిత్రుడు నిన్న కెయిరోలోని రష్యారాయబారి ఇ- కిసిలేవ్ సొంతంగా వెళ్ళి నాసర్‌ను కలిసి అల్ అహ్రాంలో ప్రచురించబడిన విమర్శను నాసర్ దృష్టికి తెచ్చారు.

స్థానిక కమ్యూనిస్టుల కార్యక్రమములపట్ల ఐక్య అరబ్ రిపబ్లిక్ అనుసరిస్తున్న విధానాన్ని నిరసిస్తూ నికిటా క్రుశ్చేవ్ పార్టీ కాంగ్రెసులో కొన్ని రిమార్కులు చేసినందుకు ఐక్యఅరబ్ రిపబ్లిక్ నాయకుడు నాసర్, ఇరాక్ ప్రధాని కాశిం ఇరువురు అరబ్ నాయకులున్నట్లు చిత్రించినందుకూ అల్ అహ్రాం పత్రిక తీవ్రంగా క్రుశ్చేవ్‌ను విమర్శించింది తమ దేశాన్ని గురించి మేమేమి అనని దే తామూమా దేశాన్ని గురించివిమర్శిస్తూమాట్లాడడంమా దేశ వ్యవహారాలలో జోక్యం కలిగించుకోడం కాదా అని అల్ అహ్రాంపత్రిక తీవ్రతలో పడివాయి.

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్

ప్రకటన

నెం. 208-C8/59. తేది. 24-1-1959

పూర్వపు హైదరాబాదు ప్రాంతీయభాషల పరీక్షా నిబంధనలప్రకారము పూర్వపు హైదరాబాద్ స్థానికప్రభుత్వపు ఉద్యోగులతోసహా పూర్వపు హైదరాబాద్ ప్రభుత్వోద్యోగులకు 1959 ఏప్రిల్ చివరివారములో పరీక్ష జరుపబడునని యిందుమూలమున తెలియజేయనైనది. పరీక్ష యొక్క సరైన తేదీ, ప్రదేశము తరువాత ప్రకటించబడును. నిర్ణీత ఫారము మార్గముద్వారా సెక్రెటరీ, ఆంధ్రప్రదేశ్ హైదరాబాద్ రక్కన్ వారికి 9-8-1959 లోపు ఫారములు పొందుటకు వ్రాత దరఖాస్తులు 15 న. పై కవరును జతపరచి పంపేడి కమిషన్ కార్యాలయము, జాంబాగ్, హైదరాబాద్ వచ్చును. అసందర్భముగాను, అసంపూర్తిగాను, ఆలస్యదరఖాస్తులు పూర్తిగా నిరాకరింపబడును.

ఈ సామాన్యపరీక్షయొక్క స్టాండర్డు 6 వ తరగతి విద్యార్థులు భాషలో వ్రాయుట, చదువుటలో అర్థము చేసుకోగలిగి, శక్తి యుండవలెను.

పరీక్ష క్రింది ప్రకారము కలిగియుండును:

	మార్కులు.
(ఎ) తెలుగు, ఉర్దూ, మరాఠీ లేక కన్నడ భాషలనుండి ఇంగ్లీషులోకి, ఇంగ్లీషునుండి పై భాషలలోకి మార్చబడిన ప్యాసేజీల తర్జుమాచేయుట, ఒక సెట్ ప్యాసేజి ప్రాంతీయ భాషలోని వార్తా పత్రికనుండి యివ్వబడును.	100
(బి) తెలుగు, ఉర్దూ, మరాఠీ లేక కన్నడలలో కొద్ది పాటి కాంపోజిషన్.	100
(సి) వ్రాత ప్రతి చదువుట.	50
(డి) సంభాషణ	50
మొత్తం:	300

నోటు:- గ్రామీణులో ప్రశ్నలు వుండవు.

నోటు:- (2) క్రమపరిశీలనము పరీక్ష ప్యాసగుటకు అభ్యర్థులు మొత్తముమీద కనీసము 45 శాతము మార్కులు పొందవలెను. (300 మార్కులకుగాను 135 రావలెను)

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్‌సర్వీస్ కమిషన్ కార్యాలయము, హైదరాబాద్-8.
తేది: 24-1-1959

పి. కృష్ణయ్య నాయుడు,
సెక్రెటరి.

మీదృష్టిని కాపాడుకోండి

మా ప్రఖ్యాతి వహించిన

సుర్మా అద్దముల ఉపయోగించండి.

రిజిస్టర్డు ట్రేడ్‌మార్కు

లభించు చోటు :-

దాతు మంజి పద్మశ్రీ సుర్మావాల

నూరు సంవత్సరముల క్రితము బుధిమాయచే స్థాపించబడినది)

78, సామ్యుల్ వీధి. డోంగ్రి, పాలగల్లి, బొంబాయి- 9.

మా రిజిస్టర్డు లేబిల్‌పై గల ట్రేడ్‌మార్క్ మరియు పేరును జాగ్రతగా పరీక్షించి

పై అడ్రసునందు సోమవారములు మరియు గురువారములు ఉ॥ 10-0 గం॥ నుండి 11-0 గం॥ వరకు అనుభవజ్ఞులైన కంటి నిపుణులచే ఉచితముగా పరీక్షించబడును.

దేశమంతటా అద్దర్లు వి. పి. పి. ద్వారా సప్లయి చేయబడును.

వివిధ రకముల కంటి జబ్బులకు సుర్మాన్ తులము 1 కి రు. 1 -నుండి రు 100 లోపు కలిగి యున్నాము.

కోరినచో వివరముల జాబితా పంపగలము.

కాలిన పుండ్లకు ఇయింట్‌మెంట్ పండ్లపొడి, కజల్ కూడా దొరుకును.

అఖి

కుడితి తొట్టి



లేక పశుశాల



ఎసిసి సిమెంటులో

శాశ్వతంగా నుండునట్లు నిర్మించండి

[illegible] సమృద్ధిగా దొరుకుచున్నది

[illegible] ఉచిత సాంకేతిక సలహాలకోసం [illegible]షన్ ఆఫ్ ఇండియా, 9 మౌంట్ రోడ్, [illegible]సుద్రాసు, కు వ్రాయండి.

స్వాతంత్ర్య ఉద్యమపు ఒక కృషి పరిణామం

ది ఎస్సోసియేటెడ్ సిమెంట్ కంపెనీస్ లిమిటెడ్

ది సిమెంట్ మార్కెటింగ్ కంపెనీ ఆఫ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్

SISTA S-GMI-296-TEL

ఇన్‌ఫెక్టోన్ గ్రైప్‌వాటర్ కొని

ఉత్తమ బహుమతులు పొందండి.

అఖిలభారత పారిశ్రామిక ప్రదర్శనము హైదరాబాద్ 1959 నందు లభించును.

1-1-1959 నుండి 10-2-59 వరకు అఖిలభారత పారిశ్రామిక ప్రదర్శనములో అజంతా గేటువద్దగల మా స్టాల్ నెంబర్లు 635, 636, 637 కు దయచేయండి.

దిగువ బహుమతులు గలవు:

(1) 6 వాల్వ్స్ రేడియో. (2) గాడ్‌రెజ్ స్టోర్ వెల్ శ్యాలిటెట్. (3) ఉషా కుట్టుమిషను. 4 హింద్ సైకిల్. (5) ఉషా ఫ్యాన్ మరియు ఇతరములైన 10 కనీసొలేషన్ బహుమతులు.

పూర్తి వివరములు మా స్టాల్స్ వద్ద మరియు పంచిపెట్టబడు కరపత్రములద్వారా పొందవచ్చును.

స్టాల్స్ వద్ద ఉచిత చిత్ర ప్రదర్శనములు చూడవచ్చును.

హైద్రాబాద్ కెమికల్ & ఫార్మస్యూటికల్ వర్క్స్ లిమిటెడ్

హైదరాబాద్ - (ద)

నేటి రాత్రి నేటి రాత్రి

శ్రీ మురళీకృష్ణా ఫిల్మ్స్

* శ్రీకృష్ణ లీలలు *

(తెలుగు)

సాగర్ & అలంకార్

హైద్రాబాద్. సికింద్రాబాద్.

నేడు 2-30, 6-15 మరియు 9-30 గం॥

మరియు హనుమాన్ - మహబూబ్‌నగర్.

(Trupix) విజయ విడుదల.

విదేశాలలో రిపబ్లిక్ ఉత్సవ విశేషాలు

చేకీర్తి ప్రతిష్ఠలు నిలపాలని స్థానికభారతీయులకు ప్రముఖుల ఉద్బోధ

న్యూఢిల్లీ, జనవరి 30

ప్రపంచ దేశాల రాజధానులలోను ఇతర ప్రధాన స్థానాలలోను భారత రిపబ్లిక్ దినోత్సవ విశేషాలను గురించిన కొన్ని వార్తలు యిక్కడికి చేరాయి. భారతదేశ పతాక ఆవిష్కరణ, విదేశాలలోని భారతీయులకు రాష్ట్రపతి పంపిన సందేశ పఠనం ఈ ఉత్సవాలలోని ముఖ్య విశేషాలు.

ఆస్ట్రేలియా

ఉదయాన యిక్కడి భారతీయులచే భారతదేశ పతాకాభివందనం, సాయంత్రం ఘానాలోని భారత హైకమీషనరు ఉద్యానంలో విందు జరిగాయి. పతాక ఆవిష్కరణ తర్వాత భారత జాతీయ గీతాన్ని అందరూ ఆలాపించారు. భారత హైకమిషనరు శ్రీ బి. కె కపూర్ మాట్లాడుతూ, ఇక్కడి భారతీయులందరూ రాష్ట్రపతి అమూల్య సలహాను పాటించి భారతదేశ కీర్తిని నిలబెట్టాలని విజ్ఞప్తి చేశారు.

బెల్గ్రేడ్

యుగోస్లావియాలోని దారావుగా అన్ని పత్రికలూ భారతదేశ ఆర్థిక పురోభివృద్ధి కృషినీ, విదేశాంగ విధానాన్నీ ప్రశంసిస్తూ సంపాదకీయాలు వ్రాశాయి. రిపబ్లిక్ దినోత్సవ సందర్భంలో భారత రాయబారి ఏర్పాటు చేసిన స్వాగతసభకు యుగోస్లావియాలోని వివిధ వర్గాల ప్రజలు హాజరైనారు.

బ్యూనోస్ ఐర్సు

భారత రాయబారి శ్రీ రాఘవన్ అర్జెంటీనా జాతీయ యోధుడు జనరల్ శాన్‌మార్టిన్ సమాధిపై అనేక మంది ప్రముఖుల సమక్షంలో పుష్పమాలను వుంచారు సాయంత్రం భారత రాయబారి ఏర్పాటు చేసిన విందుకు 500 మంది వచ్చారు. ప్రభుత్వ రేడియో శాఖవారూ, ప్రయివేటు రేడియో కేంద్రాలు భారత రాయబారి ప్రత్యేక సందేశాన్ని ఆంగ్లం, స్పానిష్ భాషలలో మధ్య మధ్య భారతీయ సంగీత అలాపనలతో ప్రసారం చేశాయి.

బాన్

భారత రిపబ్లిక్ దినోత్సవాలు జర్మనీ అంతటా జరిగాయి. బాన్‌లో భారత రాయబారి బ్రిహ్మాండమైన స్వాగతసభ ఏర్పాటు చేశారు. ఫెడరల్ చాన్సెలర్, ఆర్థిక మంత్రి ప్రొఫెసర్ ఎర్హార్డు, ఫెడరల్ ప్రభుత్వంలోని యితర సభ్యులూ, దూత్య ప్రతినిధులు, ప్రముఖ పారిశ్రామికులూ, బ్యాంకర్లూ యీ సభకు హాజరైనారు.

బ్రుస్సెల్స్

బెల్జియంలోని భారత రాయబారి డాక్టర్ ఎ- యం- రహీమ్ ఏర్పాటు చేసిన రిపబ్లిక్ దినోత్సవ స్వాగతసభకు బెల్జియం మంత్రులూ, దూత్య ప్రతినిధులూ, సీనియర్ ఉద్యోగులు, పెక్కుమంది బెల్జియం ప్రజలూ, భారతీయులూ హాజరైనారు.

ఖార్టూమ్

భారతదూత్య ప్రతినిధి ఏర్పాటు చేసిన స్వాగతసభకు సూడాన్ రిపబ్లిక్ అధ్యక్షుడు జనరల్ ఇబ్రహీం అబూద్ తదితర విదేశాంగ మంత్రి సయ్యద్ ఖలీఫా షమ్మర్ఖైద్ హాజరైనారు. భారత పతాకం ఆవిష్కరించబడింది.

కౌలాలంపూర్

మంత్రులూ, దూత్య ప్రతినిధులూ, ఉన్నతాధికారులూ, స్థానిక చైనీయులు, మలయనులు, భారతీయులలోని ప్రముఖులూ భారత హైకమీషనరు ఏర్పాటు చేసిన రిపబ్లిక్ దినోత్సవ సభకు హాజరైనారు.

లండన్

భారత రిపబ్లిక్ దినాన ఇండియా హౌస్‌లో శ్రీమతి విజయలక్ష్మి పండిట్ ఏర్పాటుచేసిన స్వాగత సభకు అనేక మంది వచ్చారు. భారతీయులకు ఆమె యిచ్చిన సందేశంలో విదేశాలలోని భారతీయులు భారతదేశ సుసంపదాయాలను ప్రతిబింబింపచేసేట్లుగా తమజీవిత విధానాలను మలచుకోవాలనీ, విదేశాలలోని భారతీయులందరూ సామరస్య సద్భావాలు పెంపొందలకు కృషిచేయాలనీ ఉద్బోధించారు.

నూరిషన్

భారత కమిషనరు ఏర్పాటుచేసిన స్వాగతసభకు మాంటిసన్ గవర్నరు, మంత్రులు, సుప్రీంకోర్టు న్యాయమూర్తులు, శాసనమండలి సభ్యులతో సహా 600 మంది అతిథులు వచ్చారు. భారత హైకమిషనరు ఆంగ్ల, హిందీ భాషలలో యిచ్చిన సందేశాన్ని మాంటిసన్ రేడియోశాఖ ప్రసారం చేసింది.

పెకింగు

యువైదెడు నేపథ్యంలో చైనా సభ్యత్వ సమస్యను బలపరుస్తున్నందుకు చైనా విదేశాంగ మంత్రి శ్రీ చెన్-ఈ భారత ప్రభుత్వానికి అభినందనలు తెలియజేశారు భారత రాయబారి శ్రీ జి. పార్థసారథి రిపబ్లిక్ దినోత్సవ సందర్భంలో ఏర్పాటుచేసిన స్వాగత సభలో చైనా విదేశాంగ మంత్రిమాట్లాడుతూ, చైనా ఉత్పత్తి విధానాలను పరిశీలించడానికి వచ్చే భారతీయ ప్రతినిధివర్గానికి అన్ని సౌకర్యాలు కల్పించగలమని వెల్లడించారు. జాతీయ ఆర్థిక వ్యవస్థను పటిష్ఠం చేయడానికి భారత దేశం సాగిస్తున్న కృషిని ఆయన ప్రశంసించారు.

టెహరాన్

రిపబ్లిక్ దినోత్సవ సందర్భంలో సమావేశమైన 500 భారతీయులనుద్దేశించి భారత రాయబారి శ్రీ టి-యస్ కౌల్ మాట్లాడుతూ సమైక్యతను సాధించి అన్ని రంగాలలోను స్వాతంత్ర్య భావాలను అమలు పరచాలనీ ఉద్బోధించారు. అంతకుముందు ఆయన రాష్ట్రపతి సందేశాన్ని వినిపించారు. స్థానిక భారతీయుల తరపున శ్రీ హర్భాన్ సింగ్ సాపూరీ మాట్లాడుతూ తమ దేశం, తమ ప్రభుత్వాలపట్ల తమ ప్రేమ విశ్వాసాలను తెలియచేయవల్సిందిగా కోరారు. ఈ సందర్భంలో భారత రాయబారి ఏర్పాటు చేసిన స్వాగతసభకు మంత్రులు, సెనేటర్లు, పార్లమెంటు సభ్యులతోసహా వెయ్యిమంది హాజరైనారు. భారతదేశం సాధించిన అభివృద్ధికి సంబంధించి [illegible] రాజా వివరాలతో కూడినట్టి పర్షియన్ [illegible]లో [illegible]ంచినట్టి ఒక ప్రకరకరపత్రం అతిథులందరికీ పంపిణీ చేశారు.

భారతదేశ అభివృద్ధి ఉద్యమం

జయించి తీరుతుందని రిపబ్లిక్ దినోత్సవ సందర్భంలో జార్జి సి. లాడ్జి విశ్వాసం

బెలెల్లైమ్, జనవరి 30

భారతదేశం పారిశ్రామికీకరణం కోసమూ, ఉన్నత జీవన ప్రమాణ సాధనకూ సాగిస్తున్న ఉద్యమంలో విజయం సాధించగలదని అమెరికా అసిస్టెంట్ లేబర్ సెక్రెటరీ జార్జి సి. లాడ్జి అన్నాడు.

భారతదేశం విజయప్రదంగా అభివృద్ధి చెందటం తిరుగులేని అవశ్యకము అనటంలో నేమి, భారతదేశం స్వేచ్ఛను కోలుపోవటం అంటూ జరిగితే అందువల్ల కలుగగల ఘోర పరిణామదనుంచి ప్రపంచం కోలుకోజాలదనటంలో నేమి సందేహం లేదంటూ భారతదేశంలో స్వేచ్ఛకు విఘాతం రాదన్న దృఢ నమ్మకంతో తాను ఆదేశంనుంచి తిరిగి వచ్చాను అని ఆయన అన్నాడు.

ప్రస్తుతం అమెరికాలో ఉక్కు పరిశ్రమలో శిక్షణ పొందుతున్న భారత యువ ఇంజనీర్లు ఏర్పాటు చేసిన భారత రిపబ్లిక్ దినోత్సవంలో మాట్లాడిన లాడ్జు ఇటీవలనే భారతదేశం సందర్శించారు.

భారత ప్రజలు తిండి ఎంత అవసరమో గౌరవమూ అంతగా అవసరమన్న పట్టుదల గలవారు అని ఆయన వక్కటించాడు. భారతదేశం "అద్భుతమైన ఆధ్యాత్మిక శక్తిగల దేశం" కావటం దాని విజయంపట్ల తన నమ్మకానికి కారణం అన్నారు. దీనితోడు తాను భారతదేశం సందర్శించినప్పుడు అక్కడి వాయకుల అసాధారణమైన "విస్వార్థత, దీక్ష" తాను చూచానని అది తన నమ్మకాన్ని మరింత బలపరిచిందని ఆయన అన్నారు. మానవతా దృక్పథంగల భారత వ్యవస్థలు కూడా అందుకు కారణ మన్నారు.

ఇండో-అమెరికన్ కల్చరల్ సొసైటీ ఏర్పాటు

డెట్రాయిట్, జన 30

ఇక్కడ కొత్తగా ఏర్పడిన ఇండో అమెరికన్ కల్చరల్ సొసైటీ తన ప్రథమసమావేశాన్ని వెయిన్ యూనివర్సిటీ ఆవరణలో భారతరిపబ్లిక్ 9వ వార్షికోత్సవాన్ని కలిసి జరుపుకొన్నది ఈ సంస్థ అమెరికన్‌లకు భారతీయ సంస్కృతి సంపదను గురించి యెరుక పరుచుట ఈసొసైటీఆశయం. శ్రీమతి డొలర్స్ ఎంతోయిన్ ఈ సొసయిటీ యేర్పాటుకు మూల కారకురాలు.

ఈసంఘానికిలోంబాయిలో వి ఎల్ నవానీచే ఒకశాఖ ఏర్పాటు చేయబడుతున్నది. ఈసంఘం కూడా అమెరికా అంటే చలనచిత్రాలలో కామిక్ పుస్తకాలలో చూచేదికాదని దాని అసలు రూపం గురించి లోంబాయి ప్రాంతం వారికి తెలపటం ఆశయంగా కృషి చేస్తుంది.

రాజస్థాన్‌లో ఇటువంటిశాఖ పెట్టుకొనగోరుతున్న కొందరు శ్రీమతి ఎంతోయిన్‌తో ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపుతున్నారు

డెట్రాయిట్ సమీపంలో ఒక లా ఆఫీసులో ఈమె ఒక కార్యదర్శిగా పని చేస్తున్నది. ఆమెకు మొదటినుంచీ భారతసంస్కృతీ, తత్వ మూ అంటే ఎంతో ఇష్టం. అయితే ఆమె ఎప్పుడూ భారతదేశం చూడలేదు. ఒక సంవత్సరము క్రిందటి వరకూ ఆమె అసలు భారతీయుల్ని కూడా ఎవర్నీ చూచి ఎరుగదు,

సంవత్సరం క్రింద డెట్రాయిట్‌లో వెయన్ యూనివర్సిటీలో చదివే భారతీయ ఇంజనీరింగు విద్యార్థి నవీన పాండ్య ఆమె ఇంటిసమీపాన ఒకసారి ప్రసంగించారు- ఆమెఅతనిని కలిసింది అతను ఆమెను డెట్రాయిట్‌లో చదువుతూనో పనిచేస్తూనోఉన్న 40 మంది భారతీయులకు పరిచయం చేశాడు- వీరిలో డెట్రాయిట్ హెరాల్డ్ పత్రికలో పని చేస్తున్న హృదయరోగ వ్యాధుల సర్జన్ డా॥ హెచ్-ఎల్-కలానీ కూడా ఉన్నారు.

శ్రీ పాండ్య, డా॥ కలానీల సహాయంతో శ్రీమతి కుయిన్ ఇండో-అమెరికన్ కల్చరల్ సొసైటీనిస్థాపించింది.

ఈ సంఘం మొదటి సమావేశం జనవరి 26 న వెయిన్ యూనివర్సిటీ ఆవరణలో జరిగింది- డా॥ కలానీ రిపబ్లిక్ దే గురించి ఉపన్యసించారు.

అమెరికన్ సైకాలజిస్టు డా॥ డేవిడ్ స్విల్లీ జీవితాన్ని పరస్థితులకు ఎట్లాసర్దుబాటు చేసుకోవాలనే విషయములో పాశ్చాత్యులు భారతదేశంనుంచినేర్చుకోవలసింది ఎంతోఉన్నదన్నాడు

భారతదేశంలో నృత్యంనేర్చుకున్న ఒక అమెరికన్ బాలిక నృత్యంచేసింది ఇద్దరు భారత విద్యార్థులు భారతీయ సంగీతంవినిపించారు. అమెరికావాస్తు శిల్పి ఒకరు తాను స్వయంగా నిర్మించిన సితార్ వాయించారు. ఆరుగురు భారతీయ వనితలు దీపనృత్యంచేశారు [illegible] జీవితాన్ని చూపే రెండు [illegible]లు చూపారు. ఒకటి "నవ [illegible] ఇందులో భారతదేశపునంప్రదాయాలు [illegible] ఉత్సవాలు, ఆధునిక పరిశ్రమలు చూపబడినవి.

[illegible]లోని అనేక ప్రాంతాలలోనూ ఉత్సాహంతో రిపబ్లిక్ [illegible]లు జరిగినవార్తలు చేరాయి. [illegible]నవెంబరి వాటిని సంగ్రహముగా ప్రచురిస్తున్నాం-]

జగ్గయ్యపేట

నేడు భారత రిపబ్లిక్ దినోత్సవ ఉదయ కార్యక్రమము పట్టణ కాంగ్రెసు కమిటి యాజమాన్యమున స్థానిక అధికారుల అన్యోన్య సహకారములతో అత్యంత వైభవముగా జరిగినది. కాలూకు ఆఫీసు నుండి పెద్ద ఊరేగింపు బయలుదేరి గ్రామంలో వున్న. పంచాయతీ కార్యాలయము. హైస్కూలు, దేశనాయకుల విగ్రహముల వద్ద జండా ప్రతిష్ఠాపన చేయబడెను. జండా ప్రతిష్ఠాపన చేసినవారిలో ప్రముఖులు శ్రీ వెంకట చలపతిరావు [పంచాయతీ అధ్యక్షులు] యస్. విశ్వనాథం, [మండల కాంగ్రెసు కమిటి ఉపాధ్యక్షులు] శ్రీ వోరుగంటి శ్రీ రాములు, శ్రీ నోముల చినసుబ్బయ్య [కృష్ణా జిల్లా కాంగ్రెసుకమిటి కార్యదర్శి] శ్రీ బండి తిరుపతయ్య శ్రీ సాధు రామకృష్ణయ్య జనాల్ ఫీ మొద్దీన్ సాహెబు, డా॥ యం. బసవరాజు డా॥ కె. శోభనాద్రి గలరు. బాల బాలికలకు వివిధ ప్రదేశముల యందు దేశ నాయకుల విగ్రహముల వద్ద ప్రభుత్వ కార్యాలయముల యందు మిఠాయిలు పంచిపెట్ట బడెను.

సోంపేట

"సర్వేయర్ల- సంఘం" యాజమాన్యాన, సర్వే-ల్యాండు రికార్డు ఉద్యోగులు సుమారు మూడువందల మంది పతాకోత్సవం, ఆటల పోటీలు, ప్రారంభించారు. ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు కమిటీ సభ్యులైన శ్రీ గన్ని పద్మనాభరావు జాతీయ పతాకం, ఎగురవేశారు. సర్వేయర్లు నోటి అంచనాతో భూమి కొలతలు నిర్ణయించడం, అవి ప్రామాణికంగా- సరిగా, ఋజువుకావడం, ప్రజలకు మరింత ఆశ్చర్యం, కలిగించింది. సాయంకాలం, స్థానిక శ్రీ సోమేశ్వరాలయంలో శ్రీ గోడా సీతారామశర్మ [అడ్వొకేటు] అధ్యక్షతను సభ జరిగింది. ఆటలలో గెలుపొందినవారికి శ్రీ గన్ని పద్మనాభరావు బహుమతులు పంచిపెట్టారు. సర్వేయర్ల సంఘాధ్యక్షులు శ్రీ కె ఆర్. కృష్ణమూర్తి, స్థానిక కాంగ్రెసువాది శ్రీ సిందిరి రామస్వామి, శ్రీ గన్ని పద్మనాభరావు. శ్రీ జి సీతారామశర్మ రిపబ్లిక్ దినోత్సవ అత్యమునుగురించి సంగ్రహంగా వుపన్యసించిన వెనుకసభలో సర్వేపార్టీలో పనిచేస్తున్న వారికి శాశ్వతంగా పనికల్పించి రక్షణ కలుగజేయాలని ప్రభుత్వాన్ని కోరుతూ ఏకగ్రీవంగా తీర్మానించారు సర్వేసంఘ కార్యదర్శి శ్రీ యఫ్.యల్.వి తిమోథీయస్ వందన సమర్పణతో సభ ముగిసినది.

విజయవాడ యువజన కాంగ్రెస్

విజయవాడ పట్టణ యువజన కాంగ్రెసువారు 25 నుండి 26 తేదీల్లో మునిసిపల్ ఆడిటోరియంగ్రౌండులో "చెదురుడు ఆటలపోటీలు" ఏర్పాటు చేశారు. ప్రతి పేటలో యువజన కాంగ్రెసు కార్యాలయాలను జాతీయ పతాకాలతో అలంకరించి రిపబ్లిక్ దినోత్సవ ప్రాముఖ్యాన్ని గురించి ప్రచారంచేస్తూ యువజనులంతా శరీర పుష్టి చేకూర్చే వ్యాయామ శిక్షణలో శ్రద్ధతీసుకోవలసిందిగా ప్రతి లోధరేశారు ఫైనల్సులో బాపూజీ మెమోరియల్ (భాస్కరరావుపేట) వారు ఎం సి ఎఫ్. క్లబ్ వారిపై నెగ్గిరి.

సాయంత్రం శ్రీ వాండ్రాశి పోతన్న అధ్యక్షతను బహిరంగ సమావేశం జరిగింది, శ్రీ విశ్వా వెంకటరత్నం, శ్రీ బుద్ధారాములు రిపబ్లిక్ దినోత్సవ ప్రాముఖ్యాన్ని గురించి ప్రసంగించారు. పోటీల ఫైనల్సులో గెలుపొందిన బాపూజీ మెమోరియల్ వారిని అభినందించి శ్రీ వి.నాగేశ్వరరావు ద్వారా విన్నర్సు కప్పుగా ఒక రజతపాత్రి, ఎం.సి ఎఫ్. క్లబ్ వారికి రన్నర్సు కప్పు బహూకరించేశారు. ఆటలపోటీలో విశేషప్రజ్ఞ ప్రకటించిన శ్రీ కె. నాగేంద్రరావు, శ్రీ కృష్ణమూర్తి, టి. చలపతిరావు, బాబూరావు, విలియమ్సు, టి ప్రభాకరరావులకు ఛాంపియన్ మెడల్సు బహూకరించారు.

తెనాలిలో శ్రమదానం

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు ఉపాధ్యక్షులు శ్రీ ఆలపాటి వెంకటరామయ్య [ఎం-ఎల్-ఎ-] నాయకత్వమున కాంగ్రెసు కార్యకర్తలు, పట్టణములోని ప్రముఖులు రిపబ్లిక్ దినోత్సవ సందర్భంలో శ్రమదాన కార్యక్రమమును నిర్వహించిరి శివ మండలకాంగ్రెసు ఆఫీసునుండి ఊరేగింపుగా పారలు, పలుగులు, తట్టలతో బయలుదేరి జయ నినాదాలతో 1వ మండలములోని శ్రమదాన ప్రదేశమునకు వచ్చిరి. అచ్చట సుమారు 2 ఫర్లాంగులమట్టిరోడ్డువేసిరి- సుమారు 400 మంది కార్యకర్తలు పాల్గొనిరి. జిల్లా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ పున్నవ చెంచయ్య కార్యదర్శిగా శ్రీ రావిపాటి అంజనేయులు తాలూకా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ వి- బసిరెడ్డి కార్యదర్శి కె. వి- ఎస్- నారాయణ పట్టణ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ పద్మనాభుని చెంచయ్య కార్యదర్శి. శ్రీ శిఖరము శంకర్రావు 1, 2, 3 మండల కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ మంగమూరి రాఘవయ్య, తన్వా శ్రీ రాములు అడపా రాధాకృష్ణ మూర్తి మాజీ మునిసిపల్ కౌన్సిలర్ శ్రీ కుక్కల వీరయ్య సుంకర సీతారామరెడ్డి మునిసిపల్ కమిషనర్ నాగభూషణంనాయుడు ఇంజనీరు వెంకటస్వామి హౌస్ ప్లానింగ్ ఆఫీసరు జగన్నాథరావుగార్లు యువజన కార్యకర్తలు పట్టణములోని ప్రముఖులు శ్రీ రెడ్డి బత్తుల రామిరెడ్డి [పిస్టైడింగ్ కెంచి మేజిస్ట్రేటు] తోటకూర వెంకటేశ్వర్లు, కోగంటి వెంకటామయ్య రామలింగయ్యగార్లుకూడ పాల్గొనిరి మహిళా కార్యకర్తలు దేవభక్తుని వెంకట సుబ్బమ్మ రోశమ్మ గార్లుకూడ శ్రమదాన కార్యక్రమములో పాల్గొనిరి.

శ్రీ కుంచం రాజయ్య

హైదరాబాద్, జనవరి 30

ప్రముఖ ప్రజాసేవకుడు అశోక వాచనాలయ నిర్మాతలగు శ్రీ కె. రాజయ్య జనవరి 25 వ తేదీ రాత్రి ఆకస్మాత్తుగా మరణించారు. వారి వయస్సు 62 సంవత్సరములు.

27 వ తేదీ రాత్రి అశోక వాచనాలయమువద్ద సంతాపసభ జరిగినది. శ్రీ నరేంద్రజీ అధ్యక్షతవహించారు శ్రీ బన్సీలాల్ (మున్సిపల్ కౌన్సిలర్) శ్రీ రఘుపతి, శ్రీ నాగభూషణము, శ్రీ నరసం శివారెడ్డి, వెంకటేశ్వర పండితులు, విశ్వనాథ పండితులు మొదలగువారు పాల్గొనిరి.

27 వ తేదీనాడు యాఖుత్‌పురాలోను, మాధన్నపేటలోను బస్తీ కాంగ్రెసు కమిటీల తరపున సంతాప సభలు జరిగినవి.

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీసు కమిషను

నెం. 208-C3/59 ప్రకటన తేదీ: 24-1-1959

హైదరాబాద్ జి-ఒ ఎం.ఎస్ నెం 1438 తేదీ 17-7-1958 లో సూచించిన ప్రకారము పూర్వపు హైదరాబాద్ ప్రభుత్వము యొక్క 1954 హైదరాబాద్ ప్రాంతీయ భాషల పరీక్షా నిబంధనలు (మెడికల్ మరియు హెల్త్ శాఖ ఇండియన్ మెడిసిన్, డిపార్టుమెంటుతోసహా మెడికల్ మరియు హెల్త్ శాఖలోని పూర్వపు హైదరాబాద్ ప్రభుత్వోద్యోగుల కొరకు 1959 ఏప్రిల్ చివరి వారములో పరీక్ష జరుపబడునని ఇందు మూలమున తెలుపనయినది. పరీక్ష యొక్క సరైన తేది, ప్రత్యేకము తరువాత ప్రకటింపబడును.

నిర్ణీత ఫారములో దరఖాస్తులు సరైనమార్గముద్వారా సెక్రటరీ, ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీసు కమిషన్, జాంబాగ్, హైదరాబాదు దక్కన్ వారికి 10-8-1959 తేదీకి లోపుగా అందజేయవలెను. నిర్ణీత దరఖాస్తు ఫారములను వ్రాత దరఖాస్తు పంపుచూ దానితెంట స్వంత అడ్రసుగల 0-15 న. పైసల కవరు జతపరచి పంపేవారు ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీసు కమిషన్ కార్యాలయము, మహా భూపాల్ మంజిల్ జాంబాగ్, హైదరాబాదునుండి పొందవచ్చును. అసంపూర్తిగాను, అసంపూర్తిగాను, నిర్ణీత తేదీ తరువాత పంపిన దరఖాస్తులు పూర్తిగా నిరాకరించబడును.

1. నిబంధన 5 యొక్క క్లాజు (ఎ) ననుసరించి పరీక్షఉండును.

పరీక్షయొక్క స్టాండర్డు 5 వ తరగతిని పోలియుండును మరియు అభ్యర్థులు భాషలో మాట్లాడుట వ్రాయుటలలో అర్థము చేసుకొని చెప్పగలిగే శక్తి కలిగియుండవలెను. ఈపరీక్షలో దిగువ పేర్కొనబడిన ప్రకారము ఉండును:-

[ఎ]	తెలుగు, ఉర్దు, మరాఠి, లేక కన్నడ భాషలనుండి ఇంగ్లీషులోనికి, ఇంగ్లీషునుండి పై భాషలలోనికి కూర్చబడిన ప్యాసేజీలు తర్జుమా చేయవలెను. ఒక పెట్ ప్యాసేజి	మార్కులు
	ప్రాంతీయ భాషలోని వార్తాపత్రికనుండి ఇవ్వబడును.	100
[బి]	తెలుగు, ఉర్దూ, మరాఠి లేక కన్నడలలో కొద్ది పాటి కాంపోజిషన్	100
[సి]	వ్రాతప్రతి చదువుట	50
[డి]	సంభాషణ	50
	మొత్తము	300

నోట్:- గ్రామరుపై ప్రశ్నలుండవు. ప్రాంతీయ భాషలలో మాతృభాష కలిగియున్న ఉద్యోగులు అదనముగా తమ మాతృభాష కాకుండా యితర ప్రాంతీయ వ్యావహారిక భాషలో జరుగు పరీక్షకు కూడా హాజరుకావలెను.

2. నిబంధన 5 యొక్క క్లాజు (బి) ప్రకారం వ్యావహారిక పరీక్ష

ఇండియన్ మెడిసిన్ శాఖలతోసహా మెడికల్ మరియు హెల్త్ శాఖలో గల వుద్యోగులు, ప్రాంతీయ భాషలలో ఏ ఒక్కటి మాతృభాషగా కలిగియుండనట్టివారు ప్రాంతీయ భాషలలోని ఏ ఒక్క వ్యావహారిక భాషా పరీక్షకు మాత్రమే హాజరుకావలెను. ఈ వ్యావహారిక పరీక్ష వుద్యోగులు చేయవలసిన మామూలు విధులకు సంబంధించిన విషయములగూర్చియే ప్రశ్నలు వుండును. దిగువ ప్రకారము పరీక్ష వుండును.

		గరిష్ఠ మార్కులు.
1.	ఇంగ్లీషు లేక హిందీలో ప్రశ్నలువుండి, ప్రాంతీయ భాషలో సమాధానము వ్రాయుట.	100
2.	ప్రాంతీయ భాషలో ప్రశ్నలువుండి, ప్రాంతీయభాషలోనే సమాధానము వ్రాయుట.	100
	మొత్తం:	200

నోటు:-

(1) ప్రాంతీయ భాషలలో మాతృభాష కలిగియున్నట్టి అభ్యర్థులు విడిగా రెండు దరఖాస్తు ఫారములు ఒకటి: తమ మాతృభాషలో వ్రాయుట మరియు చదువుటకు రెండవది: వ్యావహారిక పరీక్షకుగాను పంపవలెను. ఆ విధముగా పంపనియెడల అట్టివారి దరఖాస్తు ఫారములు కమీషనుచే ప్రకటింపబడవు.

(2) వ్రాత పరీక్ష మరియు వ్యావహారిక పరీక్షలకు హాజరగు అభ్యర్థులు గరిష్ఠ మార్కుల మొత్తమునకు 45 శాతము తక్కువకాని మొత్తముతో ప్రతి పేపరులోను 40 శాతము మార్కులు పొందవలెను.

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ కార్యాలయం, హైదరాబాద్ -ద.
తేది: 24-1-1959

పి. కృష్ణయ్యనాయుడు,
సెక్రెటరీ.

లక్షరూపాయలు గెలుచుటకు

188 అవకాశములుగలవు

హైదరాబాద్ పాలిటెక్నిక్ రాఫిల్ యొక్క ఒక రూపాయి టికెట్లు కొన్ని కొనండి.

టికెట్లు అమ్ముఏజంట్లకు మొత్తము విలువ రు. 15,000 గల బహుమతులు మరియు అదనముగా మంచి కమీషను దొరుకును.

టికెట్లు స్థానిక ఏజంట్లనుండి లేక రాఫిల్ కమిటీ కార్యాలయం, స్టోర్ హౌస్, సైఫాబాద్, హైదరాబాద్-4 నుండి లభించును.

ఏజంట్లు టికెట్ పుస్తకములను కమిటీ కార్యాలయము నుండి లేక:- ముఖ్య కేంద్రములలోగల స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ బ్రాంచీల నుండి ఆంధ్ర బ్యాంకులు మరియు కెనరా బ్యాంకింగ్ కార్పొరేషన్ చిత్తూర్ నుండి పొందవచ్చును.

(Saba)

ఇంపైన 8 వ వారం

అద్భుత ఆకర్షణీయ చిత్రము

పారిజాత పిక్చర్స్ వారి

ఫిర్ సుభహ్ హోగి

కా॥ రాజ్‌కపూర్, మాలాసిన్హా, రెహమాన్, ముబారక్, లీలాచిట్నీస్, జగదీష్‌సేఠి,

నిర్మాతదర్శకత్వం: రమేష్‌సైగల్.

సంగీతం: ఖయ్యాం.

రాయల్ టాకీస్- హైద్రాబాద్.

నేడు 3-30, 6-30, 9-30 గం॥

(Trupix) శ్రీ సిసి కార్పొరేషన్ విడుదల.

అద్భుతమైన 8 వ సంయుక్త వారము

కె. ఎస్. ఫిల్మ్స్

చల్తీ కానామ్ గాడి

అశోక్ & మనోహర్

హైద్రాబాద్. సికింద్రాబాద్.

నేడు 3 ఆటలు: 3-15, 6-15, 9-30 గం॥

(Trupix) విజయ విడుదల.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

రెవిన్యూబోర్డు - అబ్కారీ విభాగం - కార్యాలయం, ఆంధ్ర ప్రదేశ్, హైదరాబాద్-ద.

నె. ఆర్. నెం. 52552—ఎక్స్—58-ఇ2 తేదీ 21-1-59

ప్రకటన

విషయము:- నారాయణగూడాలోని ప్రభుత్వ డిస్టిలరీలకు, కామారెడ్డి ఆల్కహాల్ ఫ్యాక్టరీకి 1958—59 సంవత్సరానికి - 1368 ఫసలీ-గుల్మోహా సప్లయిచేయుటకు ఏర్పాట్లు.

దిగువ పేర్కొన్న జిల్లాలనుండి, వాటికెదురుగా చూపించిన మొత్తములలో ప్రభుత్వ డిస్టిలరీలకు గుల్ మోహా-మోహాపువ్వు - సప్లయి చేయుటకు టెండర్లు కోరబడుచున్నవి. టెండర్లు సీలుచేయబడిన కవర్లలో సెట్టు 1959 ఫిబ్రవరి 6వ తేదీన మధ్యాహ్నం 12 గంటలకు ముందుగా, ఆఫీసు వేళలలో హైదరాబాదు నాంపల్లి స్టేషన్ రోడ్‌లోగల ఆంధ్రప్రదేశ్ రెవిన్యూబోర్డు అబ్కారీ విభాగం జాయింట్ కార్యదర్శికి చేరునట్లుగా పంపవలెను. ఆ తర్వాత వచ్చే టెండర్లు అంగీకరించబడవు సకాలంలో సక్రమంగా చేరిన టెండర్లు ఆదేరోజు మధ్యాహ్నం 12 గంటలకు హాజరైన టెండరుదార్ల సమక్షంలో తెరవబడును. నిజామాబాదుజిల్లానుండి గుల్ మోహా కామారెడ్డి-తక్కియాల్-ఆల్కహాల్ ఫ్యాక్టరీకి సప్లయిచేయవలెను ఆదిలాబాదు, కరీంనగర్, మెదక్, హైదరాబాదు, మహబూబ్‌నగర్ జిల్లాల నుండి గుల్ మోహా హైదరాబాదు, నారాయణగూడాలోని ప్రభుత్వ డిస్టిలరీలకు సప్లయిచేయవలెను.

టెండర్లు పంపుకొనుట, గుల్ మోహా సప్లయిచేయుట మొదలగు అంశాలకు సంబంధించిన షరతులు మొదలగు యితర వివరాలు రెవిన్యూ బోర్డు కార్యాలయమునుండి ఆఫీసు పనిచేయు వేళలలో పొందవచ్చును.

జిల్లా పేరు.	గ్యారంటీ
1. నిజామాబాద్	600 కాండీలు
2. కరీంనగర్	1200 ,,
3. మెదక్	2500 ,,
4. హైదరాబాద్	600 ,,
5. అచ్చంపేట తాలూకాలోని 88 పెంటాలు మినహా మహబూబ్‌నగర్ జిల్లా	2000 ,,
6. ఆదిలాబాద్ జిల్లాలో నిర్మల్, లక్సెట్టిపేట, చిన్నూరు, సిర్పూరు, ఘనాపూర్, మథోలు తాలూకాల ప్రాంతం.	2500 ,,
మొత్తం	14800 కాండీలు

సం. .....

జాయింట్ సెక్రటరీ తరఫున

అందమైన దుస్తులు

1. నైలాన్ జరీ చీరెలు. 2. షార్క్‌స్కిన్స్.
3. బ్రోకెడ్స్. 4. పట్టింగులు.

మిల్లువద్ద లభించు సరసమైన ధరలకే అమ్మబడును.

పన్నాలాల్ సిల్క్ మిల్స్

ప్రయివేట్ లిమిటెడ్, బొంబాయి-10.

అఖిలభారత పారిశ్రామిక ప్రదర్శనపు తూర్పుగేటు యెదుటగల మా స్టాల్‌ను జ్ఞాపకముంచుకోండి.

అధునాతనమైనవి. పెద్దమొత్తములో వివిధరకములుగలవు.

నిరాశచెందక త్వరపడి కొనండి.

(SABA)

మిలిటరీ ఇంజనీర్ సర్వీసులు

కమాండర్ వర్క్స్ ఇంజనీర్స్ ఫోర్ట్ సెంట్ జార్జి మద్రాసు - 9 వారు దిగువ పేర్కొనబడిన పనుల కొరకు ఎమ్ఇఎస్ జాబితాలో చేర్చబడిన అంగీకరింపబడిన కంట్రాక్టర్లతో సహా అందరు కంట్రాక్టర్లనుండి టెండర్లు కోరుచున్నారు.

[1] సికింద్రాబాద్ సౌత్ సబ్ డివిజన్ క్రింద గల "ఎ" ప్రాంతంలో శిల్పముల పని నిర్వహించుటకు నిర్ణీత కంట్రాక్టు - అంచనా విలువ మొత్తము రు. 1.50 లక్షలు.

[2] సికిందరాబాద్ సౌత్ సబ్ డివిజన్ క్రింద గల "బి" ప్రాంతములో శిల్పముల పని నిర్వహించుటకు నిర్ణీత కంట్రాక్టు- అంచనా విలువ మొత్తము రు 1.50 లక్షలు.

[3] సికింద్రాబాద్ నార్త్ సబ్ డివిజన్ క్రింద "సి" ప్రాంతములో శిల్పముల పని నిర్వహించుటకు నిర్ణీత కంట్రాక్టు - అంచనా విలువ రు 2.00 లక్షలు.

[4] సికింద్రాబాద్ ఏ ఎఫ్ డబ్ల్యు సబ్ డివిజన్ క్రింద "డి" ప్రాంతములో శిల్పముల పనినిర్వహించుటకు నిర్ణీత కంట్రాక్టు - అంచనా విలువ రు 2.00 లక్షలు.

ప్రతి టెండరు డాక్యుమెంటుకు విడిగా దరఖాస్తును 1959 ఫిబ్రవరి 6 తేదీలోపు పైవారికి అందజేయవలెను. ఎమ్ ఇ.ఎస్. జాబితాలో లేని కంట్రాక్టర్లు తమ అనుభవము, ఆదాయమార్గములు మరియు ఇన్ కంటాక్స్ క్లియరన్స్ సర్టిఫికెట్లు మున్నగు వివరములు దరఖాస్తులతో జతపరుచవలెను.

D A - 281 (18)

ప్రకటన

ఫీల్ ఖానా నివాసి శ్రీ బాసా కృష్ణమూర్తి వల్లు. వీరయ్యగారికి అగ్యరిజా బజారులోగల ఇంటి నెం. 16-5-624 ను రీగల్ ఆక్షనీర్స్ ద్వారా కొని వైవారికి బయానా యిచ్చినాము. కావున వె యింటికి ఎవరికయిన ఏవిధ్నాన చట్టరీత్యా హక్కువుండే యెడల వారము రోజులలోపు దిగువ అడ్రసుకు తెలుపగలరు తరువాత ఎట్టి ఆక్షేపణలు చెల్లనేరవు.

ఇట్లు

బచ్చు రామలింగయ్య

దుకాణం, నెం. 15-1-8.

ఉస్మాన్‌గంజ్, హైదరాబాద్.

ఎగ్జిబిషన్ థియేటర్‌లో నాటక ప్రదర్శనలు

(మాస్టాఫ్ విలేఖరి)

హైదరాబాద్, జనవరి 30

అఖిలభారత పారిశ్రామిక ప్రదర్శన సంఘం, ఆంధ్రప్రదేశ్ నాట్య సంఘ సమష్టి యాజమాన్యంలో ఎగ్జిబిషన్ థియేటర్‌లో ఏర్పాటు చేయబడుతున్న నాటకాలు, యితర వినోద కార్యక్రమాలన్నిటిలోనూ పృథ్వీరాజ్‌కపూర్ బృందంవారి నాటకాలు ఎక్కువ మందిని ఆకర్షించినవి. పృథ్వీరాజ్ నాటకాల సమయంలో థియేటరు క్రిక్కిరిసి పోయేది.

నాటక ప్రదర్శనాలలో కొన్ని లోపభూయిష్టంగా ఉండటం, కొన్ని కార్యక్రమాలకు ప్రజలు అంతగా రాకపోవడం చూస్తే కార్యక్రమాన్ని రూపొందించడంలో సరియైన దృక్పథం అవలంబించలేదని స్పష్టపడుతుంది.

సామాన్యంగా ఏదో ఉద్యోగం చేసుకొంటూ నాటక సమాజాల్ని నడిపే వారిలో నాటక కళను ఉద్ధరించాలనే కాంక్షగాక ఆ నాటకాల పేరుతో మంత్రులు తదితర ప్రముఖుల ప్రాపకాన్ని సంపాదించాలని ప్రయత్నించే వారు చాలా మంది ఉంటారు. ఇట్టి వారివలన ఏ మంచిపని జయప్రదంగా జరగదు. వీరిలో కొందరు పైకి పోజులు కొడుతూ తిరగడమేగాని ఆ నాటక సమాజాలలోనే వారి మాటకు ఏ మాత్రం విలువ ఉండదు. వారి పరోక్షంలో ఆ సమాజంలోని వారే కొందరు వారిని దూషిస్తారు. ఉదాహరణకు ఒకచోట ఒక కార్యక్రమం రాత్రి 9 గంటలకే ప్రారంభం కావలసిఉన్నా 8-50 వరకూ ప్రారంభం కాలేదు. 9-30 ప్రాంతంలో ఒక మాజీ మంత్రి అడుగులకు మడుగులొత్తే ఒక చోటా నిర్వాహకుడు వెంటనే ప్రారంభించాలనీ, తాను చెప్పినట్లుగా చెప్పవలసిందనీ లోపలకు కబురుచేశాడు. కాని అతని మాటను ఎవరూ ఖాతరు చేయలేదు. ఇట్టి వారివలన నాటక సమాజాలు కొన్ని లోపభూయిష్టంగా పనిచేస్తున్నవి.

కాని ఎగ్జిబిషన్ థియేటర్‌లో నిర్వహించబడుతున్న నాటకాలు, కార్యక్రమాలు జయప్రదం కావడానికి అవిరళ కృషిజరిపి అందరి దృష్టినీ ఆటు ఆకర్షించడానికి ప్రత్యేకమైన పాత్రంగా పనిచేసిన వారువ[illegible] అందులో శ్రీయుతులు వి. మోహన్ రెడ్డి, మామిడిపూడి ఆనందం, పాతూరి (వి. ఎస్. ఆర్. శాస్త్రి), రాధాకృష్ణమూర్తిగారలను ముఖ్యంగా పేర్కొనవలసిఉంది. కార్యదక్షతగల యిట్టి సమర్థులు తమ సమయంలో కొంత భాగాన్ని యీ నాటక కళ పునరుద్ధరణకు వినియోగిస్తే చక్కని నాటకాలు ప్రదర్శించబడగలవనడంలో సందేహం ఉండదు.

28 వ తేదీ రాత్రి పృథ్వీరాజ్ బృందంవారు "పైస" నాటకాన్ని అత్యంత సమర్థవంతంగా ప్రదర్శించారు. పటీనటులంతా అతి సహజంగా నటించారు. ఆంధ్ర పితామహ శ్రీ మాడపాటి హనుమంతరావు, కమ్యూనికేషన్ల మంత్రి శ్రీ మందుముల నర్సింగరావు, ప్లానింగ్ మంత్రి శ్రీ వి. జనవరాజు, సీతా యుద్ధవీర్, [ఎం- పి-] ప్రభృతులు హాజరైనారు.

29 వ తేదీ రాత్రి ఆంధ్రప్రదేశ్‌లో ప్రఖ్యాతిగాంచిన నాజర్ దళంవారు బొబ్బిలి యుద్ధం బుర్రకథ చెప్పారు-

.....

గ్రంథాలయ స్థాపన

చౌదరిగూడెం, జన 30

స్థానికయువకులంతాకలిసి "కృష్ణా గ్రంథాలయం" ఏర్పాటు చేసుకొన్నారు. జాతీయ పతాకాన్ని శ్రీ ధర్మప్రకాశ్ ఆర్య ఎగురవేశారు. శ్రీశివపూజ అడివయ్య గ్రంథాలయానికి ప్రారంభోత్సవం చేశారు

ఎస్. ఈశ్వరయ్య, ఎస్. బసప్ప, ఎల్. రాములు ఉపన్యసించారు.

జిల్లా ఉపాధ్యాయ సభ

నల్గొండ, జన 28

జిల్లా పరిషత్తోపాధ్యాయసంఘపు కార్యనిర్వాహకవర్గం, కార్యాచరణ సమితుల సంయుక్త సమావేశములు జనవరి 18 న నల్గొండ జాలిలోన్నత పాఠశాలలో శ్రీ కె- నాగేంద్రరావు అధ్యక్షతనుజరిగి పరిషత్తువు పేకమిటీ సిఫారసులను తిరాసము ద్వారా ఖండించి ప్రతిఉపాధ్యాయుడు రాబోవు ఉద్యమంలో పాల్గొని తమకనీసపు డిమాండ్లను సాధింపవలెనని కోరబడినది- కార్యదర్శి శ్రీ యస్-పి-జోసెఫ్ విజయారావు ఫిబ్రవరి 1 న జరుగబోవు "డి-డే" కార్యక్రమము నివేదించిరి. నల్గొండ యస్-జి-టి-ల సంఘార్యక్షుడు శ్రీ టి-వి-ఎల్ నరసింహారావు ఉపాధ్యాయుల ఉద్యమమునకు తమ సంఘము తరపున పరిపూర్ణ సహకారమును హామీ ఇచ్చిరి.

వెండి, బంగారు ధరలు

సముద్రాల రాఘవులుగారి చంద్రయ్య దుకాణం

సిద్దంబర్ బజార్, ఫోన్ నెం-4890

హైదరాబాదు, జనవరి 30

బంగారం	117-0-0
ఆర్నోక్ ఫీపులు	117-8-0
సవరసు	78-0-0
వెండి 100తు.	193-8-0
చిల్లర తు 1 కి	1-15-9

నాటకప్రదర్శనలు

మెసర్స్ కల్వసూర్యనారాయణ మర్చంట్ అండ్ కమీషన్ ఏజంట్స్. ఉస్మాన్‌గంజ్ హైదరాబాదు ఫోన్ 4412.

హైదరాబాదు, జనవరి 30

120 శేర్లు. పట్లా ఒక్కంటికి

కొడ్డుబియ్యం	58 4-0 58-12-0
వెండర్లు కొ॥	55-8-0 57-0-0
సాంబర్లు పా॥	66-0-0 68-0-0
కొత్తసాంబార్లు	68-0-0 69-0-0
పూకలు	80-0-0 45-0-0
వరంగల్ సాం॥ పా॥	68-0-0 72-8-0
కందులుపెద్దవి కొ॥	70-8-0 72-0-0
కందులుచిన్నవి కొ॥	66-0-0 68-0-0
మినుములు	60-0-0 61-0-0
సెనగలు కొ॥	68-0-0 70-0-0
శెల్లం	45-0-0 50-0-0
పెసర్లు కొ॥	58-0-0 63-0-0
శెల్లిజొన్నలు	40-0-0 48-8-0
పచ్చజొన్నలు	85-0-0 86-0-0
మిరపకాయలు	100-0-0 190-0-0
పసుపు	60-0-0 55-0-0
పుల్లిగడ్డ కొ॥	14-0-0 20-0-0
చింతపండు కొ॥	70-0-0 75-0-0
నల్ల పులువలు	86-8-0 87-0-0
తెల్లనువ్వులు	85-0-0 100-0-0
పర్దలు	42-0-0 44-0-0
పెద్ద కందిపప్పు	90-0-0 98-0-0
చిన్న కందిపప్పు	86-0-0 90-0-0
సెనగపప్పు	86-0-0 88-0-0
పెసరపప్పు	82-0-0 87-0-0
మినుపపప్పు	77-0-0 82-0-0
లంకపిండి	76-0-0 78-0-0
ఆముదాలు	63-0-0 64-0-0
యెర్రనువ్వులు	88-0-0
యెర్రబొబ్బర్లు	58-0-0

12 శేర్ల

అల్లం	5-12-0 6-0-0
యెల్లిగడ్డ	7-8-0 14-0-0
పల్కునూనె	16-10-0
అలుగడ్డలు	8-10-0 8-12-0

ఈ ప్రకారము యీ రోజు అయిన ధరలు వ్రాయించినాము గిట్టిన వరుకులు పంపవచ్చును. తెప్పించుటకు వచ్చును

ది బ్యాంక్ ఆఫ్ ఇండియా లిమిటెడ్

(వ్యవస్థాపన: 1906)

చందా వేయబడిన పెట్టుబడి	- రు.	5,50,00,000
చెల్లించబడిన పెట్టుబడి	- రు.	8,00,00,000
రిజర్వు నిధులు	- రు.	8,10,00,000

హెడ్డాఫీసు: మహాత్మాగాంధీరోడ్, ఫోర్టు బొంబాయి.

ఇండియాలో ప్రతి ముఖ్య కేంద్రంలోను శాఖలున్నవి.

విదేశ శాఖలు:- లండన్, ఏడెన్, నైరోబి, కంపాలా, జింజా, మొంబాసా, దార్-ఎస్-సలామ్ తూర్పు ఆఫ్రికాలో, కరాచి, సింగపూర్ జపాన్‌లో టోక్యో, ఒసాకా.

ప్రపంచమంతటా కరెస్పాండెంట్లు గలరు.

-: డైరెక్టర్లు :-

సర్ కోవస్‌జీ జహాంగీర్, బారోనెట్ కె. బి. ఇ. కె. సి. ఐ. ఇ. చైర్మన్
శ్రీ అంబాలాల్ సారాభాయ్ — శ్రీ ఎ డి షరాఫ్
శ్రీ రామ్‌నివాస్ రామ్‌నారాయణ్ — శ్రీ మదన్ మోహన్ మంగళదాస్
శ్రీ భగవాన్‌దాస్ సి. మెహతా — శ్రీ ఎస్ కె. పెటిగరా
శ్రీ కృష్ణరాజ్ — సర్ విఠల్ ఎన్. చందావర్‌కర్
ఎమ్. డి. శాకర్ సే — శ్రీ జగ్ మోహన్ ప్రసాద్ గోయంక

సేవింగ్స్‌బ్యాంక్ ఎకౌంట్లమీద వడ్డీ రేటు సంవత్సరమునకు 2½%

ఆకర్షణీయ పద్ధతులపై నోటీసుతో ఫిక్స్‌డ్, షార్టుడిపాజిట్లు మరియు డిపాజిట్లు గలవు. వివిధ సైజులలో సేఫ్ డిపాజిటు లాకర్సు లభించును.

అన్నివిధములైన ఆకర్షణీయరేట్లపై 3 సంవత్సరములు, 5 సంవత్సరములు నగదు సర్టిఫికెట్లు ఇవ్వబడును. బ్యాంకింగు వ్యాపారములు చేయబడును.

దయచేసి సంప్రదించండి: హైదరాబాద్ శాఖ: 4-8-329 సుల్తాన్‌బజార్, హైదరాబాద్. ఫోన్ : 4093.

ఎమ్. ఎస్. ఖేస్‌వాలా. ఏజంటు, హైదరాబాద్.

టి. ఆర్. లాల్వాణి. జనరల్ మేనేజర్.

రైలు ప్రయాణీకులకు

ఆభరణాలు, వజ్రవైడూర్యాలు, గడియారాలు, సిల్కులు, శాల్వలు, కెమెరాలు, సంగీత వాద్యములు, తదితర విశేషవస్తువులు మీ లగేజీలో వున్నయా?

ఉన్నట్లయితే ఆ విలువగలవస్తువులను రైల్వే రవాణాకు అప్పగించేయెడల ఆ విలువగల వస్తువులు ప్రతి ప్యాకేజీలోను రు. 300/- మించి వుండే యెడల,

1. బుకింగ్ చేసుకొనే సమయములోనే వ్రాతపూర్వకముగా వాటి విలువ తెలుపండి.

మరియు

2 మీ వస్తువులు నిర్ణయింపబడిన విలువకంటే యెక్కువ విలువగలిగి వుండేయెడల మామూలు రవాణా చార్జీకంటె ఆ విలువ యెక్కువశాతము చెల్లించండి.

లేని పక్షంలో వస్తువులు పోవుట, చెడుట, తక్కువగుట మున్నగువాటికి రైల్వేవారు బాధ్యత తీసుకొనరు.

పైన తెలుపబడిన వస్తువులు మరియు యితర వస్తువులను ఐ. ఆర్. సి. ఎ. కోచింగ్ టారిఫ్ నెం. 17 లో "ఎక్స్‌పైరెడ్ ఆర్టికల్స్" జాబితాలో చూడవచ్చును

మీకు సమీపములోనున్న స్టేషన్ మాస్టర్‌ను కలిసే యెడల పూర్తి వివరములు పొందవచ్చును.

సెంట్రల్ & [illegible] రైల్వేలు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

చిట్ టెండరు నోటీసు

ఈ దిగువ కట్టడపు పనులు చేయుటకై రిజిస్టరైన కంట్రాక్టర్ల, ప్రసిద్ధిపహించిన సంస్థలవద్దనుండి సీలుచేయబడిన టెండర్లు ప్రతిభానికి నియమితమైన తేదీలలో సాయంత్రము 3-0 గంటలవరకు హైదరాబాద్ పరిధాన కార్యస్థానంగాగల మెదక్ సూపరింటెండింగ్ ఇంజనీరుగారికే స్వీకరించబడును.

అదే రోజు సాయంత్రము 3-30 గంటలకు టెండర్లు తెరువబడును. టెండరుదార్ల అధికార ప్రతినిధులు హాజరగుటకు అనుమతి.

వ. నెం.	పనుల పేర్లు	కంట్రాక్టు పద్ధతి	బయానా ధనం మొత్తం	అగ్రిమెంటు బాండు వ్రాయునప్పుడు చెల్లించవలసిన సెక్యూరిటీధరావత్తు	పని పూర్తి చేయవలసిన కాల పరిమితి	టెండరు పత్రములధర అమ్ముకము పన్నుతో సహా	టెండర్లు స్వీకరించు తేది	టెండర్ల అమ్మకపు తేది
1.	మహబూబునగరం జిల్లాలో మక్తల్ నారాయణపేట్ రోడ్ రాతికట్టడం పనులు (మేసన్ రీవర్క్సు)	పూర్తి కంట్రాక్టు రూ. 8,800/-	రూ 8,800/-	ఒకసంవత్సరం	రూ 35.50	14-2-59	2-2-59 నుండి 12-2-59
2	మహబూబునగరం జిల్లాలో మన్నానూరు నీల్ గంగా రోడ్ నిర్మాణము (రెండవ సెక్షన్)	పూర్తి కంట్రాక్టు రూ. 17,800-/	రూ 17,800/-	రెండు సంవత్సరములు	రూ. 42.84	14-2-59	2-2-59 నుండి 12-2-59

ప్లానులు, స్పెసిఫికేషన్‌లతోసహా టెండరు పత్రములు దిగువ సంతకముచేసిన అధికారి కార్యాలయమునుండి ధర, అమ్ముకము పన్నుతో సహా రొఖ్ఖంగా చెల్లించి పైవ్రాయబడిన తేదీలలో ఆఫీసు పనిచేయు రోజులైనా ఉదయం 11-0 గంటలనుండి సాయంత్రము 5-0 గంటలవరకు పొందవచ్చును.

సం. మహమ్మద్ ఉస్మాన్,

సూపరింటెండింగ్ ఇంజనీరు పి. డబ్ల్యు డి., మెదక్ సర్కిల్, హెడ్‌క్వార్టర్సు, హైదరాబాద్.

"చిన్నప్పుడే మనిద్దరికీ అగ్ని సాక్షిగా పెళ్ళి జరిగింది. కుటుంబాల మధ్య కలతలవల్ల పెద్దవాళ్ళు కోర్టుకెక్కి ఆ పెళ్ళి రద్దు చేసుకున్నారు. అయినా, నైతికంగా మనం భార్యాభర్తలమే. ఆ బంధాన్నెవరూ తెంపలేరు" ..మనసొకచోట మాంగల్యం మరొకచోట- ఈ సంఘర్షణకు గురి అయిన నరోజకు తన సమస్యను తానే నిర్ణయించుకో వలసిన విధి ఏర్పడింది.

8 వ సంయుక్త వారము నడుస్తూంది!

అన్నపూర్ణా వారి **మాంగల్యబలం**

వైలెస్	అజంతా	రామా
హైదరాబాద్.	సికింద్రాబాద్.	వరంగల్.
(Trupix)	ఆటలు మధ్యాహ్నం 2-30, 6-00 మరియు 9-30 గం॥	(నవయుగ కిరణ్)

Edited Printed and Published by N. Narotham Reddy M A. for the Golkonda Publication Ltd at the Golkonda Press Hyderabad A. P.

నేటి రాత్రి నేటి రాత్రి

కుటుంబములకు అత్యుత్తమ ఆకర్షణీయ చిత్రము

శ్రీ వేంకటేశ్వరవారి

సతీ సుకన్య

[తెలుగు]

తా: కృష్ణకుమారి, అమర్‌నాథ్, కాంతారావు, రాజనాల, రమణారెడ్డి, మిక్కిలినేని, పద్మనాభం.

దర్శకత్వం: చంద్రమోహన్. సంగీతం: ఘంటసాల.

రాజేశ్వర్ సికింద్రాబాద్. **కమల్** హైదరాబాద్.

నేడు 3 ఆటలు: 3-0 6-15 మరియు 9-30 గంటలకు.

మహేశ్వరీ పిక్చర్స్ విడుదల-

(Trupix)